



ఊరూవాడ పండుగ వాతావరణం కనిపించింది. ముదుసలుల మోముల్లో రెట్టింపు ఆనందం నిండింది. దివ్యాంగుల కళ్లలో ఆనందబాష్పాలు రాలాయి. రెండు జిల్లాల్లో సోమవారం ఉదయం చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం సంబరాలను తలపించింది. బకాయిలు సహా పెంచిన పెన్షన్ రూ.7 వేలను టీడీపీ నాయకులు అట్టహాసంగా లబ్ధిదారులకు అందజేశారు. వలంటీర్ల ప్రమేయం లేకుండా సచివాలయ ఉద్యోగుల సమక్షంలో, టీడీపీ కూటమి ఎమ్మెల్యేల సహకారంతో ప్రతి ఇంటికీ వెళ్లి అనుకున్న సమయానికి పెన్షన్ ఇచ్చారు. రెట్టింపు పెన్షన్ అందుకున్న ఆనందంతో చాలాచోట్ల చంద్రబాబు, పవన్‌కల్యాణ్, నరేంద్రమోదీ చిత్రపటాలకు పెన్షనర్లు క్షీరాభిషేకం చేశారు.

పండుగలా..

పెన్షన్ పంపిణీ

జిల్లావ్యాప్తంగా సంబరాలను తలపించిన పింఛన్ల పంపిణీ

- తొలిరోజే 95.98 శాతం పూర్తి
- సచివాలయ ఉద్యోగులతోనే ఇంటింటికీ పంపిణీ
- వెంట వెళ్లి సహకరించిన టీడీపీ నాయకులు
- బందరులో దివ్యాంగురాలు సీమపర్వీన్‌కు పెన్షన్ అందజేత
- మాట ఇచ్చి నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబు

పంపిణీలో పాల్గొన్న కూటమి ఎమ్మెల్యేలు

వృద్ధుల్లో ఆనందం.. వేడుకలు




గుడ్లవల్లేరులో చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న వృద్ధులు

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం : ఎన్టీఆర్ భరోసా కింద జిల్లాలో సోమవారం ఉదయం 6 గంటలకు పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పెన్షన్లు అందజేశారు. మచిలీపట్నంలోని నూరుద్దీన్‌పేటలో మంత్రి కొల్లు రవీంద్ర, కలెక్టర్ డీకే బాలాజీ పింఛన్లు అందజేశారు. జిల్లాలో 2,42,856 మంది లబ్ధిదారులకు గానూ సోమవారం సాయంత్రం నాటికి 2,30,126 మందికి పెన్షన్లు ఇచ్చారు. తొలిరోజే 95.98 శాతం పంపిణీ పూర్తయిందని డీఆర్‌డీఏ ఇన్‌చార్జి పీడీ నాగేశ్వరనాయక్ తెలిపారు.

ఇచ్చిన మాట ప్రకారం..

'ఇదేం ఖర్మ..' కార్యక్రమంలో పాల్గొనేందుకు 2023, ఏప్రిల్ 13న అప్పటి ప్రతిపక్ష నేతగా చంద్రబాబు మచిలీపట్నం హిందూ కళాశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. మచిలీపట్నం నూరుద్దీన్ పేటకు చెందిన 21 ఏళ్ల వయసున్న సీమాపర్వీన్ మంచానికే పరిమితం కాగా, గతంలో ఆమెకు దివ్యాంగుల పింఛన్ అందించేవారు. ఆమె తండ్రి హిదయతుల్లాఖాన్.. టీడీపీ సానుభూతిపరుడిగా ఉన్నారనే కారణంతో అప్పటి వైసీపీ ప్రభుత్వం ఆమె పెన్షన్‌ను నిలిపివేసింది. ఆమె కుటుంబానికి విద్యుత్ బిల్లు అధికంగా వస్తుందనే కారణం చూపి పింఛన్‌ను తీసేశారు. అప్పట్లో హిందూ కళాశాల ఆవరణకు సీమాపర్వీన్‌ను తీసుకొచ్చిన కొల్లు రవీంద్ర, టీడీపీ నాయకులు విషయాన్ని చంద్రబాబుకు వివరించారు. ఆమె దుస్థితి చూసిన చంద్రబాబు దివ్యాంగురాలితో సెల్ఫీ దిగి చాలెంజ్ విసిరారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్ అందజేస్తామని హామీ ఇచ్చారు. అప్పటివరకు పార్టీ తరఫున పెన్షన్ ఇస్తామని చెప్పారు. కాగా, ఇచ్చిన హామీ మేరకు సోమవారం సీమాపర్వీన్‌కు రూ.15 వేల పెన్షన్‌ను మంత్రి కొల్లు రవీంద్ర, కలెక్టర్ డీకే బాలాజీ ఆమె ఇంటికి వెళ్లి అందజేశారు. కాగా, పెడన నియోజకవర్గం చిట్టిగూడూరు పంచాయతీలో వైసీపీకి సానుభూతిపరురాలిగా ఉన్న సర్పంచ్‌ను పిలవకుండా పింఛన్లు ఎలా అందిస్తారని ఆమె కుమారుడు సుబ్రహ్మణ్యం సచివాలయ సిబ్బందిని బెదిరించాడు. పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఉందని సమాచారం ఇచ్చినా సర్పంచ్ చంద్రలీల ఆలస్యంగా రావడంతో సచివాలయ సిబ్బందే కార్యక్రమాన్ని ప్రారంభించారు. సుబ్రహ్మణ్యంపై స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోసినవారిపాలెంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్‌కు విషయాన్ని తెలియజేశారు. ఎమ్మెల్యే సూచనల మేరకు పోలీసులు గ్రామానికి చేరుకుని పరిస్థితిని చక్కదిద్ది వారి సమక్షంలో లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. సర్వర్ కొంత సమయం పనిచేయకున్నా సచివాలయ సిబ్బంది ఓపిగ్గా అనుకున్న సమయానికి టార్గెట్ పూర్తిచేశారు.



బందరులో జరిగిన పెన్షన్ల పంపిణీలో మంత్రి కొల్లు రవీంద్ర, కలెక్టర్ బాలాజీ

ఎమ్మెల్యేల చేతుల మీదుగా..

జిల్లాలోని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, టీడీపీ, జనసేన నాయకులు లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము గుడివాడ పట్టణంలోని పలు వార్డులతో పాటు లింగవరం గ్రామంలో లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా పామర్రు నియోజకవర్గంలోని పామర్రు, మొవ్వ, తోట్లవల్లూరు, పమిడి ముక్కల, పెదపారుపూడి మండలాల్లో ఇచ్చారు. కూచి పూడిలో వృద్ధురాలికి పింఛన్ అందజేసి పాదాభివందనం చేశారు. పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో కృత్తివెన్ను, పెడన, బంటుమిల్లి మండలాల్లో పింఛన్ల పంపిణీ జరిగింది. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో కోడూరు, నాగాయలంక, చల్లపల్లి, మోపిదేవి, ఘంటసాల, అవనిగడ్డ మండలాల్లో పింఛన్లు అందజేశారు. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు గన్నవరంలో జరిగిన పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ఆధ్వర్యంలో పెనమలూరు, తాడిగడపలో పింఛన్ల పంపిణీ జరిగింది.



చల్లపల్లిలో తెల్లవారగానే మంచంపైనే పెన్షన్ అందుకుంటున్న వృద్ధురాలు

జై జవాన్



లడక్‌లో జరిగిన ప్రమాదంలో మృతిచెందిన జవాన్ సాదరబోయిన నాగరాజు పార్థివదేహం సోమవారం రాత్రి స్వస్థలమైన పెడన రూరల్ మండలం చేవేంద్రకు చేరుకుంది. ఢిల్లీ నుంచి గన్నవరం విమానాశ్రయానికి, అక్కడి నుంచి వ్యాన్‌లో చేవేంద్రకు తీసుకొచ్చారు. స్థానిక గ్రామాల ప్రజలు, కమాండర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆర్మీ మాజీ అధికారులు అధిక సంఖ్యలో తరలిరాగా, ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు పూర్తిచేశారు. 6లో..

నందిగామ మున్సిపాలిటీలో టీడీపీదే పైచేయి

గత ఎన్నికల్లో వైసీపీపరమైన మున్సిపాలిటీ పీఠం

- ప్రస్తుతం వైసీపీకి 9, టీడీపీ కూటమికి 9 మంది బలం
- సార్వత్రిక ఎన్నికల గెలుపుతో కూటమికి ఎమ్మెల్యే, ఎంపీ మద్దతు
- ఇప్పటికే సునాయాసంగా చేజిక్కించుకునే అవకాశం
- ఉప ఎన్నికలు జరగాల్సినవి రెండు వార్డులు
- ఆ తర్వాత పాగా వేసేందుకు టీడీపీ సన్నాహాలు



నందిగామ : సార్వత్రిక ఎన్నికల్లో విజయకేతనం ఎగుర వేసి మంచి జోష్ మీదున్న టీడీపీ తన దృష్టిని నందిగామ మున్సిపాలిటీపై పెట్టింది. రాష్ట్రంలో తిరుగులేని విజయం సాధించిన పార్టీ అలవోకగా ఈ మున్సిపాలిటీని చేజిక్కించుకునేందుకు చూస్తోంది. ఇందుకు బలమైన కారణాలే ఉన్నాయి.

మెజారిటీ టీడీపీవైపే.. 20 వార్డులు ఉన్న నందిగామ మున్సిపాలిటీని గత ఎన్నికల్లో వైసీపీ మిగతా 6లో

దేవదాయ శాఖ అధికారిణిపై వేటు


ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఎన్టీఆర్ జిల్లా బాధ్యతల నుంచి శాంతి తొలగింపు

(విజయవాడ-ఆంధ్రజ్యోతి) : ఎన్టీఆర్ జిల్లా దేవదాయశాఖ అధికారిణి కె.శాంతిపై వేటు పడింది. ఈ మేరకు సోమవారం దేవదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. వైసీపీ నేత విజయసాయిరెడ్డి అండతో 2021లో ఎన్టీఆర్, కృష్ణాజిల్లాల దేవదాయ శాఖ అధికారిణిగా బాధ్యతలు తీసుకున్నారు. అప్పటి నుంచి ఆమె తీరుపై విమర్శలు వెల్లువెత్తాయి. అవినీతి ఆరోపణలతో పాటు ఉద్యోగుల్లోనూ తీవ్ర వ్యతిరేకత రావడంతో ఎట్టకేలకు శాంతిని ఎన్టీఆర్ జిల్లా బాధ్యతల నుంచి తొలగించారు. ఆమె కృష్ణా జిల్లా దేవదాయ శాఖ అధికారిణిగా కొనసాగుతున్నారు. దీనిపైనా విమర్శలు వస్తున్నాయి. ప్రజాప్రతినిధులన్నా, ఉన్నతాధికారులన్నా లెక్కలేనితనంతో వ్యవహరించే శాంతిని కృష్ణా జిల్లాలో కొనసాగించడంపై స్థానిక ప్రజాప్రతినిధులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కాగా, ఎన్టీఆర్ జిల్లా దేవదాయ శాఖ అధికారిణిగా గ్రేడ్-1 ఈవో అయిన వీవీకే సీతారావమ్మను నియమిస్తూ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.

నీరుగార్చారు

గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే సాగునీటి కష్టాలు



బందరు కాల్వ పరిస్థితి ఇదీ..

పులిచింతల ప్రాజెక్టు నీటిని వాడేసిన గత ప్రభుత్వం

- ప్రస్తుత ఖరీఫ్‌కు చుక్కనీరు లేకపాయె..!
- కాల్వలకు నీరు విడుదల కాక రైతుల కష్టాలు
- జూలై ప్రవేశించినా డెల్టాకు నీటి కరువు
- పట్టిసీమ ప్రాజెక్టుపైనే అందరి ఆశలు
- త్వరగా పంప్ చేయాలని ప్రభుత్వ ఆదేశాలు

గత వైసీపీ ప్రభుత్వ పాపం రైతులకు శాపంగా మారింది. వర్షాధార పరిస్థితులపై ముందుచూపు లేకుండా పులిచింతల ప్రాజెక్టులో నీటిని గత ప్రభుత్వం పూర్తిగా వినియోగించడంతో ఈ ఖరీఫ్‌కు చుక్కనీరు లేని పరిస్థితి ఏర్పడింది. దీంతో కృష్ణాడెల్టాలో నారుమళ్లు పోయాలా, వద్దా అనే సందిగ్ధంలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. పట్టిసీమ ప్రాజెక్టుపైనే ఆశలు పెట్టుకుని జూలై వచ్చినా ఇంకా కాల్వలవైపు ఆశగా చూస్తున్నారు.

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం : ఏటా జూన్ నుంచి ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతుంది. జూన్ 10 లేదా 15 తేదీల్లో ప్రధాన కాల్వలకు ప్రకాశం బ్యారేజీ నుంచి సాగునీటిని విడుదల చేస్తే రైతులు నారుమళ్లు పోసుకునేవారు. జూలై మొదటివారానికి నారుమళ్లు సిద్ధమైతే, వర్షాలకు తోడు, కాల్వల ద్వారా వచ్చే నీటితో ఎగువ ప్రాంత రైతులు ముందస్తుగా వరినాట్లు వేసేవారు. ఈ ఏడాది ఆ పరిస్థితి కనిపించడం లేదు. అలాగే, ఏటా ఖరీఫ్ అవసరాల కోసం పులిచింతల ప్రాజెక్టులో కనీసం 30 టీఎంసీల నీటిని నిల్వ ఉంచేవారు. జూన్‌లో నారుమళ్లు పోసుకునేందుకు అనుగుణంగా విడతలవారీగా పులిచింతల ప్రాజెక్టు నుంచి ప్రకాశం బ్యారేజీ ద్వారా నీటిని విడుదల చేసేవారు. ఈసారి పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి.

వైసీపీ పాలకుల తప్పిదంతో..

గత వైసీపీ ప్రభుత్వం పులిచింతల ప్రాజెక్టులో ఉన్న నీటిని భవిష్యత్తు అవసరాల కోసం నిల్వ ఉంచలేదు. పూర్తిగా వినియోగించేసింది. దీంతో ప్రస్తుతం పులిచింతలలో ఒక్క టీఎంసీ నీరు లేకుండాపోయింది. జూలై వచ్చేసినా సాగునీరు అందని దుస్థితి ఏర్పడింది. జూన్ చివరి వారం నుంచి వర్షాలు కురుస్తూ వాతావరణం వ్యవసాయానికి అనుకూలంగా మారినా, పూర్తిస్థాయిలో నారుమళ్లు పోసేందుకు కాల్వ శివారు ప్రాంత రైతులు జంకుతున్నారు. సాగునీటిని విడుదల చేసే తేదీని ప్రకటిస్తే అందుకు అనుగుణంగా నారుమళ్లు పోయాలనే ఆలోచనతో ఉన్నారు. ఈనెలలో కొద్దిరోజులు వర్షం కురవకున్నా, కాల్వల ద్వారా వచ్చే నీటిని ఇంజన్లతో అయినా తోడి నారుమళ్లు బతికించుకునే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో వరినాట్లు ఆలస్యమైతే, ఆ ప్రభావం రబీలో సాగుచేసే అపరాల పంటలపై పడుతుందంటున్నారు. గత ప్రభుత్వం ముందుచూపుతో వ్యవహరించి పులిచింతల ప్రాజెక్టులో నీటిని నిల్వ ఉంచి ఉంటే, ఈ పరిస్థితి ఎదురయ్యేది కాదంటున్నారు.

ఖరీఫ్‌కు 85 టీఎంసీల నీరు అవసరం

ఖరీఫ్ సీజన్‌లో కృష్ణాడెల్టాకు సాగు, తాగునీటి అవసరాల కోసం కనీసం 85 టీఎంసీల నీరు అవసరం. నవంబరు వరకు ఈ నీటిని ప్రకాశం బ్యారేజీ నుంచి విడుదల చేయాల్సి ఉంది. ప్రస్తుతం పులిచింతల ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో లేకపోవడంతో ఇప్పట్లో నీటి విడుదలకు అవకాశం లేదు. కృష్ణాడెల్టాకు సాగునీటిని విడుదల చేయాలంటే, గోదావరి నుంచి పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా పంపింగ్ చేయాలి. ఈ ప్రాజెక్టు వద్ద 14 మీటర్ల మేర నీరు ప్రవహిస్తుంటే, మోటార్లతో నీటిని పంపింగ్ చేస్తారు. ప్రస్తుతం పట్టిసీమ వద్ద 13.8 మీటర్ల మేర నీరు ప్రవహిస్తోందని, 14 మీటర్లకు నీటిమట్టం అందుబాటులోకి వస్తే మోటార్ల ద్వారా నీటిని పంపింగ్ చేయాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చినట్లు నీటిపారుదల శాఖ అధికారులు చెబుతున్నారు. ఇక్కడి నుంచి మోటార్ల ద్వారా 7,500 క్యూసెక్కుల నీటిని పంపింగ్ చేసేందుకు అవకాశం ఉంటుందని, ఈ లెక్కన రోజుకు 0.7 టీఎంసీల నీరు ప్రకాశం బ్యారేజీకి చేరుతుందని ఇంజనీర్లు చెబుతున్నారు. మూడు, నాలుగు రోజుల్లో పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా నీటిని పంపింగ్ చేసేందుకు మోటార్లను సిద్ధం చేశామని అధికారులు పేర్కొంటున్నారు. ఈలోగా భారీ వర్షాలు కురిస్తే ఉపనదుల ద్వారా మరింత నీరు కృష్ణానదిలోకి చేరుతుందనేది వారి అంచనా.

1.65 లక్షల హెక్టార్లలో వరిసాగు

ఈ ఖరీఫ్ సీజన్‌లో కృష్ణాజిల్లాలో 1.65 లక్షల హెక్టార్లలో వరి సాగవుతుందని అంచనా. కంకిపాడు, ఉయ్యూరు, తోట్లవల్లూరు, పామర్రు, గన్నవరం తదితర ప్రాంతాల్లో బోరునీటి ఆధారంగా 17 వేల హెక్టార్లలో వెదజల్లే పద్ధతిలో వరి విత్తనాలు చల్లారు. 1,700 హెక్టార్లలో నారుమళ్లు పోశారు. కాల్వ శివారు ప్రాంతాల్లో బోరునీరు అందుబాటులో లేకపోవడంతో.. కాల్వలకు సాగునీరు విడుదల చేసే తేదీ కోసం రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే నారుమళ్లు, వరి విత్తనాలు సిద్ధం చేసుకుంటున్నారు. పట్టిసీమ ద్వారా నీటిని కాల్వలకు విడుదల చేస్తే నారుమళ్లు పోస్తామని రైతులు చెబుతున్నారు.



చికిత్స పొందుతున్న బాలుడు ఉపేంద్ర

పేటలో మళ్లీ కలకలం

ముగ్గురు చిన్నారులు సహా ఆరుగురికి డయేరియా లక్షణాలు

జగ్గయ్యపేట, జూలై 1 : జగ్గయ్యపేటలో మళ్లీ డయేరియా కేసులు బయటపడుతున్నాయి. ఈ లక్షణాలతో సోమవారం జగ్గయ్యపేట ప్రభుత్వాసుపత్రిలో ఆరుగురు చేరారు. షేర్‌మహ్మద్‌పేట గ్రామానికి చెందిన కే.లోకేశ్ (33), బూదవాడ గ్రామానికి చెందిన ఓ.గోపి (24), డాంగేనగర్‌కు చెందిన ఆర్.పాల్ చిన్ని (4), జి.ఉపేంద్ర (13), చిల్లకల్లుకు చెందిన మల్లెల జ్యోత్స్న (6), కాకానినగర్‌కు చెందిన ఆర్.ఉదయకుమారి (37) ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఒకరిని విజయవాడకు రిఫర్ చేసినట్టు వైద్యాధికారులు తెలిపారు.

మత్తు మంటలు!

- గంజాయి మత్తులో సొంత మామ, బంధువుల వాహనాలు దహనం చేసిన నిందితుడు 6లో..

ఎయిర్‌పోర్టు నుంచి కార్గో సేవలు ప్రారంభం

పింఛన్ల ఘనత టీడీపీదే

జగ్గయ్యపేటలో నెట్టెం రఘురాం



సీతారాంపురంలో పింఛన్ అందిస్తున్న నెట్టెం రఘురాం

జగ్గయ్యపేట, జూలై 1 : పేదలకు భరోసా ఇచ్చిన పింఛన్లు తొలిసారి ప్రవేశ పెట్టింది ఎన్టీఆర్ అని, తానే పింఛన్లను కనిపెట్టినట్టు బిల్డప్ ఇచ్చిన జగన్‌రెడ్డికి ప్రజలు గుణపాఠం చెప్పారని విజయవాడ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు నెట్టెం రఘురాం అన్నారు. ఆయన సోమవారం పురపాలకసంఘ పరిధిలో సీతారాంపురం, యాదవ బజార్‌లలో 10, 11 వార్డుల్లో, మండలంలో గండ్రాయి దళిత వాడలో పెన్షన్లను ఇంటింటికి పంపిణీ చేశారు. ఆయన వెంట నియోజకవర్గ టీడీపీ సమన్వయ కమిటీ సభ్యుడు నెట్టెం శివరాం, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు, పదో వార్డు కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మీ ఉన్నారు.

పేదల సంక్షేమానికి సీఎం కృషి : ఎమ్మెల్యే వసంత

జి.కొండూరు, గొల్లపూడి, మైలవరం, ఇబ్రహీంపట్నం, రెడ్డిగూడెం : పేదల సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయకుడు ఎంతో కృషి చేస్తున్నారని ఇచ్చిన మాట ప్రకారం పెంచిన దాంతో సహా పింఛను అందించారని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ అన్నారు. గొల్లపూడిలో జిల్లా కలెక్టర్ సృజనతో కలిసి, ఇబ్రహీంపట్నం, జి.కొండూరు, రెడ్డిగూడెం మండలాల్లో కూటమి నేతలతో కలిసి ఆయన లబ్ధిదారులకు పింఛన్ నగదు అందించారు.

- పైడూరుపాడులో మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు స్థానిక నాయకుడు రంగినేని నరేంద్రతో కలిసి లబ్ధిదారులకు పింఛన్ అందించారు. మైలవరంలో లంక లితీష్, గడ్డమణుగులో ఎంపీటీసీ నూతక్కి అపర్ణ, నూతక్కి రాజారావు... లబ్ధిదారులకు పింఛన్ అందించారు.
- విజయవాడ రూరల్ మండలం కొత్తూరు తాడేపల్లిలో మెండెం జమలయ్య ఆధ్వర్యంలో లబ్ధిదారులు సీఎం చంద్రబాబు చిత్ర పటాలతో సంబరాలు చేశారు.

బట్టు ట్రస్ట్ సేవలు అభినందనీయం

- ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



నగదు పురస్కారాలు అందుకున్న విద్యార్థులతో ఎమ్మెల్యే రాము

గుడివాడ : విద్యాభివృద్ధిలో బట్టు ట్రస్ట్ అందిస్తున్న సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. సోమవారం స్థానిక ఐఎంఎ హాల్‌లో బట్టు వెంకటరత్నం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎస్ఎస్‌సీ-2024 పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బట్టు మనోరంజితం మెమోరియల్ ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఎమ్మెల్యే వెనిగండ్ల మాట్లాడుతూ ప్రతిభ చూపిన మున్సిపల్ పాఠశాలల విద్యార్థులను ప్రోత్సహించేందుకు ట్రస్ట్ అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. విద్యార్థులు నిర్దేశిత లక్ష్యంతో ముందుకు వెళితేనే విజయాలు సొంతమవుతాయన్నారు. మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి బట్టు దేవానంద్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ట్రస్ట్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలును నిర్వహిస్తామన్నారు. 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన జిల్లా టాపర్ భానుప్రసన్నకు రూ.25 వేలు, ఇద్దరు విద్యార్థులకు రూ.15వేలు, రూ.10వేలు, 20 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5వేలు చొప్పున మొత్తం రూ.1.50 లక్షల నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. అనంతరం విద్యార్థులను తీర్చిదిద్దిన 8 మంది పురపాలక సంఘ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, ట్రస్ట్ ఛైర్మన్ బట్టు పద్మకుమారి పాల్గొన్నారు.

సీపీడీసీఎల్ యాప్‌లోనే విద్యుత్ బిల్లుల చెల్లింపులు

విజయవాడ, జూలై 1(ఆంధ్రజ్యోతి) : గూగుల్‌పే, ఫోన్‌పే, పేటీఎంల్లో నేరుగా విద్యుత్ బిల్లులను చెల్లిస్తున్నారా? ఇక నుంచి ఆ చెల్లింపులను ఆ యాప్‌లు స్వీకరించవు. సీపీడీసీఎల్ యాప్ ద్వారా చేసిన చెల్లింపులను మాత్రమే స్వీకరిస్తాయి. దీనికి సంబంధించి సీపీడీసీఎల్ సీఎండీ సంతోషరావు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యుత్ వినియోగదారులు కొంతమంది బిల్లులను రెవెన్యూ కౌంటర్ల వద్ద చెల్లిస్తున్నారు. కొంతమంది సీపీడీసీఎల్ యాప్‌లో చెల్లిస్తున్నారు. చాలామంది గూగుల్‌పే, ఫోన్‌పే, పేటీఎం ద్వారా చెల్లిస్తున్నారు. ఈ యాప్‌ల్లో ఒకసారి బిల్లు చెల్లిస్తే తర్వాత నెల నుంచి ఆటోమెటిక్‌గా బిల్లు చూపిస్తుంది. దీనిపై క్లిక్ చేసి నేరుగా చెల్లింపు చేయడంతో ఒక స్టెప్‌తో తతంగం ముగుస్తుంది. ఇక నుంచి ఇలా చేయడం కుదరని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఆర్‌బీఐ ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం నేరుగా ఆ యాప్‌ల నుంచి చెల్లింపులు చేయడం కుదరదు. ముందుగా సీపీడీసీఎల్ యాప్‌లోకి వెళ్లిన తర్వాత పే అనే ఆప్షన్‌పై క్లిక్ చేయగానే గేట్ వేలు కనిపిస్తాయి. అందులో యూపీఐ అనే గేట్‌వే పై క్లిక్ చేసి తర్వాత ఈ యాప్‌లు కనిపిస్తాయి. అప్పుడు చేసిన చెల్లింపులను మాత్రమే ఈ యాప్‌లు స్వీకరిస్తాయని అధికారులు తెలిపారు.

ఓపెన్ స్కూల్ ఫలితాల విడుదల

టెన్త్‌లో 63.3%, ఇంటర్‌లో 69.07% ఉత్తీర్ణత
తూర్పు, కోనసీమ జిల్లాలు టాప్

అమరావతి, జూలై 1 (ఆంధ్రజ్యోతి): ఏపీ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా పరీక్షలు రాసిన అభ్యర్థుల పదో తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాలను మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ సోమవారం విడుదల చేశారు. టెన్త్‌లో 15058 మందికి గాను 9531 (63.3శాతం) మంది, ఇంటర్‌లో 27279 మందికి గాను 18842(69.07శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు. టెన్త్‌లో అబ్బాయిలు 60.53శాతం మంది, అమ్మాయిలు 66.43శాతం మంది, ఇంటర్‌లో అబ్బాయిలు 67.82శాతం మంది, అమ్మాయిలు 71.35శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. టెన్త్ ఉత్తీర్ణతలో తూర్పుగోదారి జిల్లా టాప్‌లో, ఏలూరు చివరన ఉన్నాయి. ఇంటర్‌లో కోనసీమ అగ్రస్థానంలో ఉంటే, నెల్లూరు ఆఖరున నిలిచింది.

మున్సిపల్ పాఠశాలల విలీనం జీవో రద్దు చేయాలి

అమరావతి, జూలై 1 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పాఠశాలలను విద్యాశాఖ పరిధిలోకి తీసుకొస్తూ గత ప్రభుత్వం ఇచ్చిన జీవో 84ను రద్దు చేయాలని మున్సిపల్ టీచర్లు కోరుతున్నారు. మున్సిపల్ టీచర్ల ఫెడరేషన్ అధ్యక్షుడు రామకృష్ణ ఆధ్వర్యంలో ఈ విజ్ఞప్తితో మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్‌కు రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ టీచర్లు మెయిల్స్ చేస్తున్నారు. గత ప్రభుత్వం మున్సిపల్ పాఠశాలలను నిర్వీర్యం చేసేలా పాఠశాల విద్యాశాఖలో విలీనం చేస్తూ ఏకపక్ష జీవో జారీచేసిందన్నారు. చాలా కాలంగా ఏకీకృత సర్వీసు రూల్స్ అంశం పెండింగ్‌లో ఉందని, పదోన్నతులు అపరిష్కృతంగా ఉన్నాయని, అలాంటప్పుడు ఏకంగా విలీనం ఎలా చేస్తారని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం దీనిని పునఃపరిశీలించి జీవో 84ను రద్దుచేయాలని కోరారు.

'24 శాతం హెచ్‌ఆర్‌ఏ' పొడిగించాలి

అమరావతి, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): సచివాలయ ఉద్యోగుల సంఘం మాజీ కార్యదర్శి జి.రామకృష్ణ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును సోమవారం అమరావతి సచివాలయంలో సచివాలయ ఉద్యోగులు కలిశారు. సచివాలయం, విభాగాధిపతుల కార్యాలయాల్లో వారానికి 5 రోజులు పనిదినాలు విధానాన్ని మరో ఏడాది పొడిగిస్తూ నిర్ణయం తీసుకోవడంపై సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. గత పీఆర్సీ ప్రకటన సందర్భంగా సచివాలయం, హెచ్‌వోడీల్లో పని చేసే ఉద్యోగులకు 24 శాతం హెచ్‌ఆర్‌ఏ ప్రొటెక్షన్ గడువు జూన్ నెలతో ముగిసిందని, దానిని తిరిగి కొనసాగించాలని సీఎం చంద్రబాబుకు విజ్ఞప్తి చేయగా, సానుకూలంగా స్పందించారని రామకృష్ణ తెలిపారు.

మత్తు మంటలు!



ఈడేపల్లిలో గండికోట శ్యాంప్రసాద్ ఇంటి వద్ద నిందితుడు శబరీనాథ్ దహనం చేసిన మోటారు సైకిళ్లు

గంజాయి మత్తులో సొంత మామ, బంధువులకు చెందిన ఆరు మోటార్ సైకిళ్లు, రెండు సైకిళ్లను దహనం చేసిన ఘటన ఆదివారం రాత్రి జరిగింది. కుటుంబ కలహాలే ఈ దుశ్చర్యకు కారణమని పోలీసులు తెలిపారు. వాహనాల దహనంతో భారీ శబ్దాలు రావడంతో జనం ఇళ్లలో నుంచి రోడ్డుపైకి పరుగులు తీశారు. చిలకలపూడి, ఆర్‌పేట పరిధిలోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో ఈ ఘటనలు చోటుచేసుకున్నాయి. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

- గంజాయి మత్తుతో సొంత మామ, బంధువుల వాహనాలు దహనం చేసిన నిందితుడు
- రెండు ఇళ్ల వద్ద ఆరు మోటారు సైకిళ్లు, రెండు సైకిళ్లు కాల్చివేత
- కుటుంబ కలహాలే కారణం



నిందితుడు శబరినాథ్

మచిలీపట్నం టౌన్, జూలై 1: ఈడేపల్లికి చెందిన గండికోట వీర వెంకట శ్యాంప్రసాద్ కుమార్తె హనీషాతో పెడనకు చెందిన దాసరి శబరినాథ్‌తో రెండేళ్ల కితం వివాహమైంది. వీరిది ప్రేమ పెళ్లి. ఇద్దరూ బీటెక్ వరకు చదువుకున్నారు. దాసరి శబరినాథ్ గంజాయికి, మద్యానికి అలవాటు పడి భార్యను శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నాడు. ఇతనిపై పెడన పోలీసు స్టేషన్‌లో కేసులు కూడా ఉన్నాయి. శబరినాథ్ భార్య హనీషా ఉద్యోగం వెతుక్కునేందుకు హైదరాబాద్ వెళ్లింది. శబరినాథ్ తండ్రి వద్దే పెడనలో ఉంటున్నాడు. ఈడేపల్లిలో నివసిస్తున్న తన మామ గండికోట వీరవెంకట శ్యాంప్రసాద్ ఇంటికి ఆదివారం రాత్రి గంజాయి మత్తుతో పెట్రోలు పట్టుకుని శబరినాథ్ వచ్చాడు. మూడు మోటారు సైకిళ్లు, ఒక సైకిల్‌పై పెట్రోలు పోసి దహనం చేశాడు. ఇంట్లో నిద్రపోతున్న శ్యాంప్రసాద్ బయటకు వచ్చాడు. మోటారు సైకిళ్లను ఆర్పేందుకు ప్రయత్నం చేయగా, అతని ముఖానికి గాయమైంది.

ఈడేపల్లిలో వాహనాల దహనం..

శబరినాథ్ ఈడేపల్లిలో బంధువు కోన ప్రసాద్ ఇంటికి వెళ్లాడు. అక్కడ కూడా మరో మూడు మోటారు సైకిళ్లపై పెట్రోలు పోసి కాల్చేశాడు. పెద్ద శబ్దాలు వినబడ్డాయి. మంటలు కనబడ్డాయి. ఇంటి బయట ఏం జరుగుతుందో తెలియక కోన ప్రసాద్ నిద్రలేచి బయటకు వచ్చాడు. మూడు మోటారు సైకిళ్లు, ఒక సైకిల్ కాలిపోయాయి. కారు ముందు భాగం కాలింది. ఫైర్ అధికారులు వచ్చి ఇరు ప్రాంతాల్లో మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. శ్యాంప్రసాద్‌కు రూ.2 లక్షల 20వేల వరకు ఆస్తినష్టం సంభవించిందని అంచనా. కోన ప్రసాద్‌కు చెందిన రూ.లక్షా50 వేల నష్టం కలిగినట్టు అంచనా. కుటుంబ కలహాలే ఈ దుశ్చర్యకు కారణమని పోలీసులు తెలిపారు. శ్యాంప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు చిలకలపూడి ఎస్ఐ కె.వి.వి.సత్యనారాయణ కేసు నమోదు చేశారు. కోన ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆర్‌పేట ఎస్ఐ శ్రీనివాస్ కేసు నమోదు చేశారు. నిందితుడు శబరినాథ్‌ను అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నారు.



కోన ప్రసాద్ ఇంటి వద్ద నిందితుడు దహనం చేసిన వాహనాలు

వీర జవాన్‌కు జోహార్లు

- స్వగ్రామానికి చేరిన నాగరాజు పార్థీవదేహం

పెడన రూరల్ : లడక్‌లో జరిగిన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన జవాన్ పార్థీవదేహం స్వగ్రామమైన చేవేంద్రకు సోమవారం రాత్రి చేరింది. గ్రామానికి చెందిన జవాన్ సాదరబోయిన నాగరాజు పార్థీవదేహాన్ని చూసి భార్య మంగాదేవి, తలిదండ్రులు కుటుంబసభ్యులు రోదించారు. ఢిల్లీ నుంచి గన్నవరం ఎయిర్‌పోర్ట్‌కు ప్రత్యేక విమానంలో తీసుకొచ్చారు. అక్కడ నుంచి ఆర్మీ వ్యాన్‌లో వడ్లమన్నాడు చేరుకోగానే చేవేంద్ర పరిసర ప్రాంత యువకులు, మహిళలు చేవేంద్ర వరకు జోహార్లు పలుకుతూ ర్యాలీగా చేవేంద్ర చేరుకున్నారు. పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు, పెడన నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త పంచకర్ల సురేష్, జడ్పీటీసీ సభ్యుడు అర్జా నగేష్, శలపాటి ప్రసాద్... నాగరాజు తండ్రి వెంకన్నను, కుటుంబసభ్యలను ఓదార్చారు. కృష్ణాజిల్లా కలెక్టర్ బాలాజీ, ఎస్పీ అస్మిన్ నయీమ్ అద్మీ ఆర్డీవో వాణి, అంత్యక్రియల కార్యక్రమాలను దగ్గరుండి ఏర్పాట్లు చేశారు. నాగరాజు భౌతిక కాయానికి కమాండర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు, మాజీ ఆర్మీ ఉద్యోగులు, గ్రామస్థులు, అభిమానులు నివాళులర్పించారు. ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు.



జవాన్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కాగిత



నాగరాజు పార్థీవదేహంతో గ్రామానికి వస్తున్న వాహనం

ఆగస్టు 31 దాకా స్టాప్ డయేరియా

- విస్తృతస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి
- అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన

కృష్ణలంక, జూలై 1 : రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈనెల 1 నుంచి ఆగస్టు 31 వరకు స్టాప్ డయేరియా క్యాంపెయిన్ ద్వారా విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టి డయేరియాను సమర్థవంతంగా అడ్డుకోవడంలో వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధ్వర్యంలో కలెక్టర్ సృజన అధికారులతో కలిసి 'స్టాప్ డయేరియా' పోస్టర్లను ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ అతిసార వ్యాధి అంటే ఏది? దీనిని ఎలా నివారించాలి? ఓఆర్ఎస్, జింక్ ఉపయోగాలు తదితరాలపై అవగాహన కల్పించాలన్నారు. అతిసార వ్యాధి నుంచి చిన్నారులకు రక్షించేందుకు క్షేత్రస్థాయిలో ప్రణాళిక ప్రకారం కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రజలకు అందించే తాగునీరు కలుషితం కాకుండా అప్రమత్తతతో పగడ్బందీ కార్యాచరణను అమలు చేయాలన్నారు. కార్యక్రమాల నిర్వహణలో వైద్య ఆరోగ్యం, ఐసీడీఎస్, గ్రామీణ నీటిసరఫరా తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ఆరోగ్య కేంద్రాల్లో ఓఆర్ఎస్, జింక్ కార్నర్లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో డీఆర్‌వో వి.శ్రీనివాసరావు, కేఆర్‌సీసీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఇ.కిరణ్మయి, డీఎంహెచ్‌వో డాక్టర్ ఎం.సుహాసిని, ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, డీసీహెచ్ఎస్ డాక్టర్ బీసీకే నాయక్, డీఐఓ డాక్టర్ అమృత, డీఎల్ఏటీఓ డాక్టర్ జె.ఉషారాణి పాల్గొన్నారు.



అధికారులతో కలిసి 'స్టాప్ డయేరియా' పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ సృజన

వైసీపీ నేత అక్రమ నిర్మాణాన్ని కూల్చివేస్తాం

- నిర్మాణాలను పరిశీలించిన ఎమ్మెల్యే కొలికపూడి

ఎ.కొండూరు, జూలై 1 : అధికారాన్ని అడ్డం పెట్టుకుని గత ప్రభుత్వంలో ఎటువంటి అనుమతులూ లేకుండా చేపట్టిన నిర్మాణాన్ని కూల్చివేస్తామని తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పేర్కొన్నారు. కంభంపాడు మొయిన్ సెంటర్‌లో ఎ.కొండూరు ఎంపీపీ భర్త కాలసాని చెన్నారావు (రాడ్) చేపట్టిన అక్రమ నిర్మాణాన్ని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, స్థానిక టీడీపీ నేతలతో కలిసి పరిశీలించారు. ఈ స్థలం ఎలా వచ్చింది? నిర్మాణానికి అన్ని అనుమతులు ఉన్నయా? అనే విషయాలు పంచాయతీ, రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. సరైన ఆధారలు లేకుండా ఉంటే అనుమతులు ఇచ్చిన వారిపై కఠినమైన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. చుట్టు పక్కల నివాసం ఉంటున్న కుటుంబాల నుంచి పూర్తి వివరాలు అడిగి తెలుసుకొన్నారు. పక్కన ఉన్న ఒక ముస్లిం మహిళ తమ ఇంటికి దారి లేకుండా చేసి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తునట్టు కన్నీటి పర్యాంతమైంది. గ్రామస్తులు, బాధితులు గత కొన్ని సంవత్సరాల నుంచి వైసీపీ నేతల దారుణాల పడుతున్న బాధలను ఎమ్మెల్యే వద్ద ఏకరువు పెట్టారు. కొలికపూడి తన ఫేస్‌బుక్ ఖాతాలో మంగళవారం ఉదయం 11 గంటలకు కంభంపాడులో అక్రమ నిర్మాణాలు కూల్చివేస్తునట్టు పోస్టు చేశారు. ఈ పోస్టు నియోజక వర్గంలో సంచలనంగా మారింది. ఈ అక్రమ నిర్మాణాన్ని మంగళవారం కూల్చివేస్తునట్టు తెలిపారు.



ఎంపీపీ భర్త చేపట్టిన అక్రమ నిర్మాణాన్ని పరిశీలిస్తున్న కొలికపూడి శ్రీనివాసరావు

ఎయిర్‌పోర్టు నుంచి కార్గో సేవలు ప్రారంభం

(ఆంధ్రజ్యోతి, విజయవాడ/గన్నవరం) : విజయవాడ విమానాశ్రయం నుంచి కార్గో సేవలు ప్రారంభమయ్యాయి. సోమవారం కార్గో సేవలను విజయవాడ ఎయిర్‌పోర్టు డైరెక్టర్ ఎం.లక్ష్మీకాంత్‌రెడ్డి ప్రారంభించారు. కోస్తా జిల్లాలకు చెందిన వ్యాపారులు, రైతులు, పారిశ్రామికవేత్తలు ఎప్పటి నుంచో కార్గో సేవల కోసం పట్టుబడుతున్నారు. చాంబర్ వర్గాలు కూడా కార్గో సేవలను ప్రారంభించాల్సిందిగా విన్నవించారు. ఈ క్రమంలో ఎయిర్‌పోర్టు అధికారులు కార్గో సేవలు ప్రారంభించేందుకు టెండర్లు పిలిచారు. ఒమేగా ఎంటర్ ప్రైజెస్ సంస్థ పోటీ పడి టెండర్‌ను దక్కించుకుంది. కార్గో సేవలను అందించటానికి వీలుగా ఈ సంస్థ అన్ని అనుమతులను సాధించింది. విజయవాడ విమానాశ్రయం నుంచి ప్రతిరోజూ 50 టన్నుల వరకు విమానాల్లో సరకు రవాణా చేయటానికి అవకాశం ఉంది. కార్గో సేవల వల్ల రైతులు తాము పండించిన కూరగాయలను దేశవ్యాప్తంగా ఎగుమతి చేయవచ్చు.

ఖరీఫ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టండి

- వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులతో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ సృజన

విజయవాడ లీగల్, జూలై 1 : జిల్లాలో వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులు నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళికతో ప్రత్యేకంగా దృష్టిసారించి సీజన్‌ను విజయవంతం చేసేలా కృషి చేయాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ సృజన, వ్యవసాయం, ఉద్యాన, పట్టు, పశుసంవర్థక, మత్స్య శాఖలతో పాటు మార్క్‌ఫెడ్, మార్కెటింగ్ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రైతు బజార్ల కార్యకలాపాలపైనా సమీక్షించారు. ఉద్యాన శాఖ ద్వారా చేపట్టిన వివిధ కార్యక్రమాలను కూడా సమీక్షించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి డాక్టర్ ఎస్.నాగమణెమ్మ, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కె.విద్యాసాగర్, ఉద్యాన అధికారి పి.బాలాజీ కుమార్, సెరీకల్చర్ ఆఫీసర్ ఎస్.సత్యనారాయణ, మత్స్యశాఖ అధికారి పెద్దిరాజు, ఏపీఎంఐపీ పీడీ పి.ఎం.సుభాని తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి డిగ్రీ అడ్మిషన్ల ప్రక్రియ

అమరావతి, జూలై 1 (ఆంధ్రజ్యోతి): డిగ్రీ అడ్మిషన్లకు ఉన్నత విద్యామండలి సోమవారం నోటిఫికేషన్ జారీచేసింది. నేటి నుంచి(మంగళవారం) ఈనెల 10 వరకు విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు గడువు ఇచ్చింది. 5న సర్టిఫికెట్ల పరిశీలన జరుగుతుందని, 11 నుంచి 15 వరకు విద్యార్థులు ఆప్షన్లు ఎంపిక చేసుకోవాలని సూచించింది. 19న సీట్ల కేటాయింపు జరుగుతుందని, 20 నుంచి 22లోగా కాలేజీల్లో రిపోర్టు చేయాలని స్పష్టంచేసింది. కాగా ఈ ఏడాది మొత్తం 3.5లక్షల వరకు డిగ్రీ సీట్లు అందుబాటులో ఉండనున్నాయి. కాలేజీల యాజమాన్యాలు ఆఫ్‌లైన్‌లో అడ్మిషన్లు చేపట్టాలని కోరగా, ఉన్నత విద్యామండలి ఆన్‌లైన్‌లోనే ప్రక్రియను ప్రారంభించింది.

నందిగామ మున్సిపాలిటీలో టీడీపీదే పైచేయి

(5వ పేజీ తరువాయి)

వశం చేసుకుంది. అధికార బలంతో పాటు టీడీపీకి అంతగా ఆర్థిక వనరులు లేకపోవడంతో వైసీపీ 13 స్థానాల్లో విజయం సాధించింది. టీడీపీ ఆరు, జనసేన ఒకచోట గెలిచాయి. ఆ తర్వాత ఆరో వార్డులో గెలిచిన యాకూబ్ ఆలీ వైసీపీలో చేరడంతో టీడీపీ బలం ఐదుకు తగ్గి, వైసీపీ బలం 14కు పెరిగింది. ఈ క్రమంలోనే ఛైర్‌పర్సన్ మండవ వరలక్ష్మీ, వైస్ ఛైర్‌పర్సన్ మాదుగుల నాగరత్నం మృతిచెందారు. దీంతో వైసీపీ బలం 12కు తగ్గింది. కాగా, సాధారణ ఎన్నికల సమయంలో వైసీపీకి చెందిన 4, 13, 16 వార్డుల కౌన్సిలర్లు మారం అమరయ్య, గద్దె శేషకుమారి, అచ్చి దివ్య టీడీపీలో చేరారు. దీంతో కౌన్సిల్‌లో వైసీపీకి 9, టీడీపీకి 8, జనసేనకు ఒక కౌన్సిలర్ ఉన్నట్లయ్యింది. ప్రస్తుతం టీడీపీ, జనసేన కూటమి కావడం వల్ల కౌన్సిల్‌లో బలం చెరి సమానమైంది. ఇప్పుడు టీడీపీ తరఫున ఎమ్మెల్యేగా గెలుపొందిన తంగిరాల సౌమ్య, ఎంపీగా గెలుపొందిన కేశినేని శివనాథ్ ఓట్లు అదనపు బలంగా తోడయ్యాయి. దీంతో ఇప్పటికే మున్సిపాలిటీపై టీడీపీ పట్టు సాధించింది. మండవ వరలక్ష్మీ, మాదుగుల నాగరత్నం మరణంతో ఖాళీ ఏర్పడిన 11, 7 వార్డులకు ఉప ఎన్నికలు జరిగిన వెంటనే ప్రభుత్వం ఛైర్‌పర్సన్ ఎన్నిక ప్రక్రియ చేపడుతుంది. భారీ విజయంతో ఆత్మవిశ్వాసంతో ఉన్న టీడీపీ ఆ రెండు స్థానాలను కూడా కైవసం చేసుకుని తమ పార్టీకి చెందిన సభ్యురాలిని ఛైర్‌పర్సన్ పీఠం ఎక్కించేందుకు తహతహలాడుతోంది. ఓటమి భారంతో ఉన్న వైసీపీ ఈ వార్డులకు జరిగే ఉప ఎన్నికల్లో పోటీ చేయకపోవచ్చని పట్టణ ప్రజలు భావిస్తున్నారు. వైసీపీ పోటీ చేసినా.. తమదే విజయమని టీడీపీ ధీమా వ్యక్తం చేస్తోంది. మరికొందరు వైసీపీ కౌన్సిలర్లు తమతో టచ్‌లోకి వచ్చారని, ఏ క్షణమైనా వారు టీడీపీలో చేరే అవకాశం ఉందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మున్సిపాలిటీపై టీడీపీ జెండా ఎగరేస్తామంటున్నారు. మొత్తంగా చూస్తే మున్సిపాలిటీని టీడీపీ అతి సునాయాసంగా చేజిక్కించుకునే అవకాశం ఉంది.

ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రత్యేక దృష్టి

నందిగామ మున్సిపల్ పాలన తన కనుసన్నల్లోకి తెచ్చుకుని మెరుగైన పాలన అందించడం ద్వారా ప్రజల రుణం తీర్చుకోవాలని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య భావిస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ మున్సిపాలిటీ పరిధిలో ఆమెకు 8 వేల ఓట్ల ఆధిక్యత లభించింది. తనకు ఇంత మద్దతు ఇచ్చిన మున్సిపాలిటీని తనవైపు తెచ్చుకోవాలని ఆమె చూస్తున్నారు. తన రాజకీయ చతురతను ఉపయోగించి, తన మనిషిని మున్సిపల్ పీఠం ఎక్కించేందుకు చూస్తున్నారు.

విష జ్వరంతో యువకుడు మృతి

ఎ.కొండూరు, జూలై 1 : పారిశుధ్య లోపం, మురుగు నీరు నిల్వలు, దోమల ప్రభవంతో పల్లెల్లో విష జ్వరాలు ప్రబలుతున్నాయి. పాత కొండూరు గ్రామానికి చెందిన వెంపాటి లక్ష్మణరావు (32)కు విష జ్వరంతో కన్నుమూశారు. రెండు రోజుల క్రితం జ్వరంతో స్థానికంగా చికిత్స పొందారు. ఒక్కసారిగా జ్వరం తీవ్రత పెరిగి వాంతులు కావడంతో చికిత్స కోసం తిరువూరులోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లగా పరిస్థితి విషయంగా మారి విజయవాడలోని ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చారు. అక్కడ చికిత్స పొందుతూ లక్ష్మణరావు మృతిచెందారు.

4వ అదనపు జిల్లా కోర్టు మార్పు

- మచిలీపట్నం నుంచి అవనిగడ్డకు మారుస్తూ ఉత్తర్వులు

విజయవాడ, జూలై 1(ఆంధ్రజ్యోతి) : మచిలీపట్నంలో ఉన్న నాలుగో అదనపు జిల్లా కోర్టు ఇక నుంచి అవనిగడ్డ కేంద్రంగా పనిచేయనుంది. మచిలీపట్నంలో ఉన్న ఈ న్యాయస్థానాన్ని అవనిగడ్డకు మార్చుతూ న్యాయశాఖ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కోర్టుకు పరిధులను నిర్ణయించింది. అవనిగడ్డ కేంద్రంగా పనిచేసే ఈ కోర్టు పరిధిలోకి అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు, చల్లపల్లి, ఘంటసాల, మోపిదేవి, మొవ్వ రెవెన్యూ మండలాలు వస్తాయి. త్వరలోనే ఈ కోర్టు అవనిగడ్డకు మారుతుంది.

అర్జీల పరిష్కారంలో జవాబుదారీతనం ముఖ్యం

- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన



ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వినతులను స్వీకరిస్తున్న కలెక్టర్ సృజన

కృష్ణలంక, జూలై 1 : రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చే అర్జీలను అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో పరిష్కరించడం ప్రధానమని కలెక్టర్ డాక్టర్ జి.సృజన అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సృజన, డీఆర్‌వో వి.శ్రీనివాసరావు, జిల్లా పౌరసరఫరాల డీఎం జి.వెంకటేశ్వర్లు, కేఆర్‌ఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కిరణ్మయి, హౌసింగ్ పీడీ రజనీ కుమారితో కలిసి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి అర్జీలు స్వీకరించారు.

ఆరోగ్యవంతమైన సమాజంతోనే దేశాభివృద్ధి

- మంత్రి కొల్లు రవీంద్ర



పోతేపల్లిలో డయేరియా అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం టౌన్ : ఆరోగ్యవంతమైన సమాజంతోనే దేశాభివృద్ధి సాధ్యమని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖా మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. బందరు మండలం పోతేపల్లిలో సోమవారం జిల్లా కలెక్టర్, డిఎంహెచ్‌ఓ గీతాబాయి, ఇతర అధికారులతో కలిసి 'స్టాప్ డయేరియా' క్యాంపెయిన్‌ను మంత్రి ప్రారంభించారు. పోస్టర్లు విడుదల చేశారు. జిల్లా కలెక్టర్ బాలాజీ మాట్లాడారు.

ఐటీఐ ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

భారతీనగర్, జూలై 01 : ఐటీఐలలో 2024-2025 విద్యా సంవత్సరానికి రెండో విడత అడ్మిషన్లకు ఎన్టీఆర్ జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేట్ కళాశాలల్లో మిగిలిన సీట్ల భర్తీకి ఐటిఐ.ఏపీ.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్ ద్వారా ఈ నెల 27వ తేదీలోగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఐటీఐ ప్రధానాధికారి, జిల్లా కన్వీనర్ ఎం.కనకారావు ఒక ప్రకటనలో తెలిపారు. గత సంవత్సరం నుంచి అమల్లో ఉన్న కొత్త విధానం ప్రకారం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు దరఖాస్తులో పేర్కొన్న ఐటీఐ కళాశాలకు 25వ తేదీన సాయంత్రం 5గంటల లోపుగా హాజరై తమ అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లను వెరిఫికేషన్ కోసం ఆ ఐటీఐలోని ప్రిన్సిపల్ వెబ్‌సైట్‌లో ధ్రువీకరించుకోవాల్సి ఉంది. ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో 27వ తేదీ నుంచి 28వ తేదీ వరకు, ప్రైవేట్ ఐటీఐ కళాశాలలో29వ తేదీ నుంచి 30వ తేదీ వరకు కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్టు ఆ ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాల కోసం 94906 39639, 77804 29468 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	127, 136, 147
చికెన్ విత్ స్కిన్	240
చికెన్ స్కిన్‌లెస్	250

నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 5.40

విద్యాకానుక కిట్ల పంపిణీ

హనుమాన్‌జంక్షన్‌రూరల్: విద్యాభివృద్ధికి ప్రభుత్వంతో పాటు దాతలు అందించే సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ పిల్లా అనిత సూచించారు. వీరవల్లి ఆర్‌పీహెచ్ కాలనీలోని ఎంపీపీ స్కూల్ విద్యార్థులకు విద్యాకానుక కిట్లతో పాటు మాజీ సర్పంచ్ నందమూరి మురళీకృష్ణప్రసాద్ అందజేసిన నోటు పుస్తకాలు, జామెట్రీ బాక్స్‌లను సోమవారం పంపిణీ చేశారు. విద్యాభివృద్ధికి అవసరమైన సహకారాన్ని అందించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని మాజీ సర్పంచ్ నందమూరి మురళీకృష్ణప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండపనేని ఉమావరప్రసాద్, పిల్లా రామారావు, లంక అజయ్, మండాది రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.



గన్నవరంలో పింఛన్ నగదు అందిస్తున్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు



పోరంకి మహాలక్ష్మీనగర్‌లో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్, కమిషనర్ వెంకటేశ్వరరావు



ఉయ్యూరు 12వ వార్డులో పింఛన్లు అందజేస్తున్న టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్

పింఛన్ రూ. 3 వేల నుంచి రూ.4 వేలకు పెంపుతో..

పేదల జీవితాల్లో వెలుగులు

పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ● అట్టహాసంగా పెనమలూరు, గన్నవరం నియోజకవర్గాల్లో పంపిణీ

గన్నవరం, జూలై 1: పింఛన్ రూ. 3 వేల నుంచి రూ.4 వేలకు పెంచడంతో పేదల జీవితాల్లో వెలుగులు నింపినట్టైందని, అదే నిజమైన సంక్షేమమని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. గన్నవరంలో సోమవారం ఉదయం ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను ఆయన పంపిణీ చేశారు. మండలంలో 90శాతంపైగా అందజేసినట్లు ఎంపీడీవో సత్యకుమార్ తెలిపారు. వైస్ ఎంపీపీ కొమ్మరాజు సుధీర్, సర్పంచ్ నిడమర్తి సౌజన్య, ఉపసర్పంచ్ పాలడుగు నాని, టీడీపీ మండల అధ్యక్షుడు జాస్తి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ తుల్లిమిల్లి ఝాన్సీ, మాజీ సర్పంచ్ గూడపాటి తులసీమోహన్ పాల్గొన్నారు. ముస్తాబాదలో సర్పంచ్ వేము రాధాకృష్ణ, పాలడుగు మల్లిఖార్జునరావు, మేడేపల్లి కాంతారావు, బోడపాటి రవి, మేడేపల్లి రమ, కంచర్ల ఈశ్వరరావు, పాలడుగు రత్నారావు, పలగాని కళ్యాణ్, షేక్ అభూల్యాజ్, చోడవరపు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్‌జంక్షన్‌రూరల్: బొమ్ములూరు, బాపులపాడు, రేమల్లె, వేలేరు, వీరవల్లి తదితర గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ పండుగ వాతావరణంలో నిర్వహించారు. టీడీపీ నాయకులు ఆళ్ల గోపాలకృష్ణ, జనసేన సమన్వయకర్త చలమలశెట్టి రమేష్‌బాబు, చిరుమామిళ్ల సూర్యం, లంక సురేంద్ర మోహనబెనర్జీ తదితరులు పాల్గొన్నారు. రేమల్లె గ్రామ సచివాలయాన్ని మామిడి తోరణాలు, జెండాలతో అలంకరిం చారు. కొత్తపల్లిలో లబ్ధిదారులు, రైతులతో కలిసి టీడీపీ నాయకులు వల్లూరిపల్లి నాని, అక్కినేని రవి, జనసేన నాయకులు వడ్డి అశోక్, వరప్రసాద్ తదితరులు ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. రంగన్నగూడెంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఎంపీటీసీ పుసులూరి లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు. వీరవల్లిలో లంక సురేంద్రమోహన బెనర్జీ ఆధ్వర్యంలో పెన్షన్ల పంపిణీ మొదలు పెట్టారు. కలపాల శ్రీధర్, నాని, మండాది రవీంద్ర, గుండపనేని ఉమావరప్రసాద్ పాల్గొన్నారు. వేలేరులో రైతు నాయకుడు వేములపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఇంటింటికీ పెన్షన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. మల్లవల్లిలో యన మదల వెంకయ్యారావు, అక్కినేని ధర్మరాజు, నాగరాజు, కృష్ణాజీ, తూము రాధాకృష్ణమూర్తి, జాన్‌బాషా పాల్గొన్నారు. ఆరుగొలను, కోడూరుపాడు, ఉమామహేశ్వరపురం, కానుమోలు, రంగయ్యప్పారావుపేట, తదితర గ్రామాల్లో టీడీపీ నాయకులు పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. దంటగుంట్లలో సర్పంచ్ యజ్జవరపు వెంకటరంగారావు, బొమ్ములూరులో సర్పంచ్ కాటూరు విజయభాస్కర్‌తో పాటు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహకకార్యదర్శి చిరుమామిళ్ల సూర్యం, టీడీపీ మండల అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ రూరల్: అంబాపురం, పి. నైనవరం, పాతపాడు గ్రామాల్లో సోమవారం పింఛన్ల పంపిణీ రూరల్ మండల టీడీపీ అధ్యక్షుడు గొడ్డళ్ళ చిన్న రామారావు ఆధ్వర్యంలో జరిగింది. సునీల్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. నున్నలో గ్రామ పంచాయితీ కార్యదర్శి జీటీపీ రమణ ఆధ్వర్యంలో పింఛన్లు పంపిణీ చేశారు.

ఉంగుటూరు: మండల టీడీపీ అధ్యక్షుడు ఆరుమళ్ల వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పండుగ వాతావరణంలో పింఛన్ల పంపిణీ జరిగింది. ఆముదాలపల్లి, ఉంగుటూరు గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దాసరి వెంకట బాలవర్ధనరావుతో కలిసి కృష్ణారెడ్డి పింఛన్లను పంపిణీ చేశారు.

పెనమలూరు: పెనమలూరులో దివ్యాంగుడు గూడూరి మిథున్‌కు రూ.15వేలు, పోరంకి మహాలక్ష్మీనగర్‌లో వృద్ధులకు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పింఛన్లు పంపిణీ చేశారు. తాడిగడప మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, టీడీపీ సీనియర్ నాయకులు అనుమోలు ప్రభాకరరావు, జనసేన నియోజకవర్గ బాధ్యులు ముప్పా రాజా, జనసేన తాడిగడప మునిసిపాలిటీ అధ్యక్షుడు తాతపూడి గణేష్, మారుపూడి ధనకోటేశ్వరరావు, కోయ ఆనంద్‌ప్రసాద్, సంగెపు రంగారావు, అంగిరేకుల మురళి తదితరులు ఉన్నారు. పోరంకి బీజేఆర్ నగర్‌లో టీడీపీ మునిసిపాలిటీ అధ్యక్షుడు ప్రభాకరరావు ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని దివ్యాంగుడు గొల్ల మండల ఆనంద్‌కుమార్‌కు రూ.15 వేలను అందించారు కానూరు అంబేద్కర్ విగ్రహం వద్ద సీనియర్ నాయకులు వెలగపూడి శంకరబాబు ఆధ్వర్యంలో ఫించన్లను పంపిణీ చేశారు. తెలుగుమహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి యార్లగడ్డ సుచిత్ర ఆధ్వర్యంలో, యనమలకుదురులో టీడీపీ మునిసిపాలిటీ కార్యదర్శి మొక్కపాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో , పెదపులిపాక గ్రామంలో టీడీపీ నాయకులు వృద్ధులకు ఫించన్లు పంపిణీ చేశారు. చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. తాడిగడపలో టీడీపీ నాయకులురాలు మేడసాని రత్నకుమారి ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ చేపట్లారు. ముసునూరి శ్రీధర్, గుజ్జర్లపూడి బాబురావు, గుండిమెడ నాగమధు, ముసునూరి సంపూర్ణ, ధనేకుల రాధిక, గుజ్జర్లపూడి చందు, గుంటూరు విశ్వేశ్వరరావు, ఆలపాటి మోహనరావు, జానీబాషా, సుదర్శన్, ఫరీద్, ధనలక్ష్మి పాల్గొన్నారు.

కంకిపాడు: కుందేరులో ఎమ్మెల్యే బోడె ప్రసాద్ సతీమణి బోడె హేమ పింఛన్లు పంపిణీ చేశారు. సర్పంచ్ రమణ, ఉపసర్పంచ్ రాచూరి చిరంజీవి, మాజీ వైస్ ఎంపీపీ దూళిపూడి కిషోర్, సుదిమళ్ల రవీంద్ర, కిషోర్‌బాబు, పులి శ్రీనివాసరావు, విక్రం, గోగినేని వెంకటరమణ, ఏనుగ జయప్రకాష్, పచ్చిపాల రాజ, షేక్ బాజి, చలవాది రాజ, వడ్డాది శ్రీను, అన్నవరపు శివపార్వతి, అధికారులు పాల్గొన్నారు. ఈడుపుగల్లులో సర్పంచ్ పందిపాటి ఇందిర, ఉపసర్పంచ్ కిలారు శ్రీనివాసు, సుంకర సుగణ, పందిపాటి సుధాకర్, రావి సురేష్ బాబు, మైనేని భవాని, ఎస్‌కె. బాజిబి, చెల్లి సంగీతరావు, ఎస్‌కె నాగూర్‌బి, కాకుళ్ల సుధాకర్, చాట్ల ధర్మయ్య, దేవరపల్లి కామేశ్వరరావు, పందిపాటి నాని, గరికిపాటి రవికిషోర్, కోటేశ్వరరావు, వెనిగళ్ల రమేష్ , వేణు, సిద్దయ్య, తదితరులు పాల్గొన్నారు, ఉప్పలూరులో అన్నే ధనయ్య, రాధాకృష్ణమూర్తి, అన్నే మురళీకృష్ణ కొణతం సుబ్రహ్మణ్యం, పడవల మధుసూదనరావు, కొండవీటి శివయ్య, మల్లేశ్వరరావు, లాం చంద్రరావు, వరలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు. మద్దూరులో గొంది శివరామకృష్ణ, యనమదల మదన్, చిన్ని రావి అప్పారావు, తీట్ల మధు, మంతెనలో సుబ్రహ్మణ్యం, బండి శ్రీను, సుధీర్, ప్రొద్దుటూరులో బోడె వెంకట్రామ్ వీరంకి పావనమూర్తి, ఈడా కోటేశ్వరరావు, స్టాలిన్ పలగాని శివశంకర్,పంచాయతీ సెక్రటరి తిరువీధుల సతీష్, వేల్పూరులో టీడీపీ నాయకులు కొణిజేటి రాజాబాబు, కిలారు రత్నాకర్, సురేష్, నెప్పల్లిలో కొలుసు రాజేశ్వరరావు, ఈడుపుగంటి నాని, హరీంద్ర, శివ గోవిందరావు, ఈడుపుగంటి కిరణ్, నల్లపోతు ప్రశాంత్, వీఆర్వో సూరిబాబు తదితరులు పెన్షన్లు పంపిణీ చేశారు.

ఉయ్యూరు: ఉయ్యూరు 12, 13, 14, 15 వార్డుల్లో లబ్ధిదారులకు పింఛన్లను టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్ పంపిణీ చేశారు. కౌన్సిలర్ బూరెల రమణ, 11వ వార్డు, ఏజీకే నగర్‌లో నగర పంచాయతీ చైర్మన్ వి. సత్యనారాయణ, కమిషనర్ పి.వెంకటేశ్వరరావు పింఛన్లు పంపిణీ చేశారు. 10వ వార్డులో కౌన్సిలర్ పలియాల శ్రీనివాసరావు, 17 వార్డులో రాజులపాటి ఫణి, జంపాన పూర్ణచంద్రరావు, 16 ఈడే అంజిబాబు, ఆరేపల్లి సుబ్బారావు, 20వ వార్డులో కౌన్సిలర్ సుధారాణి, 9వ వార్డులో పూరశ్రీవాణి పింఛన్లు అందజేశారు. చినఓగిరాలలో సర్పంచ్ యెనిగళ్ల శిరీష, మండల పార్టీ అధ్యక్షుడు కుటుంబరావు, ఆకునూరులో సర్పంచ్ వసంతకుమార్, కాకాని శ్రీనివాసరావు, ముదునూరులో సర్పంచ్ వెంకటనాగలక్ష్మి, పాలడుగు మాధవీలత, బాలాజీ, శేఖర్, పెదఓగిరాలలో పోతిరెడ్డి పింఛన్లు అందజేశారు.



హనుమాన్‌జంక్షన్‌లో పింఛన్లు పంపిణీ చేస్తున్న చలమలశెట్టి రమేష్‌బాబు, మూల్పూరి సాయికల్యాణి తదితరులు



ముస్తాబాదలో పింఛన్లు అందజేస్తున్న సర్పంచ్ వేము రాధాకృష్ణ, టీడీపీ నాయకులు



కంకిపాడులో చంద్రబాబు, పవన్‌కల్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నెరుసు రాజ్యలక్ష్మి, ముప్పా రాజా



నగదు అందిస్తున్న పెనమలూరు ఐదో వార్డు సభ్యురాలు తోటకూర శ్రీదేవి



ఆముదాలపల్లిలో మాజీ ఎమ్మెల్యే దాసరి బాలవర్ధనరావుతో కలిసి పింఛన్లు పంపిణీ చేస్తున్న ఆరుమళ్ల వెంకటకృష్ణారెడ్డి

పోలవరం కాల్వపై మోటార్ల ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలి

● ఇరిగేషన్ ఎస్ఈకి ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు వినతి

గుణదల: పోలవరం పరివాహక మెట్ట గ్రామాల్లో పంటలను కాపాడేందుకు పోలవరం కాల్వపై మోటార్ల ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అధికారులను కోరారు. ఈ మేరకు ఆయన ఇరిగేషన్ ఎస్ఈకి వినతిపత్రం అందజేశారు. బాపులపాడు, ఉంగుటూరు, గన్నవరం, విజయవాడ రూరల్ మండలాల్లోని మెట్ట భూములకు గతంలో నాగార్జున సాగర్ కాలువ ద్వారా సాగునీరు అందేదన్నారు. సాగర్ కాలువకు పోలవరం కాలువ అడ్డుగా రావడంతో సాగర్ నీరు గన్నవరం నియోజకవర్గంలోని మెట్ట భూములకు, 12,570 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందడం లేదన్నారు. రైతుల సాగునీటి ఇబ్బందులు తొలగించేందుకు పోలవరం కాలువపై మోటార్లు ఏర్పాటు చేసి రైతులకు సాగునీరు అందించాల్సి ఉం దన్నారు. ఇందుకోసం బాపులపాడు మండలంలో 57 మోటార్లు, గన్నవరం మండలంలో 63 మోటార్లు, విజయవాడ రూరల్ మండలంలో ఏడు మోటార్లు ఏర్పాటు చేసి రైతు లకు సాగునీరు అందించాల్సి ఉందన్నారు. నాలుగు చోట్ల రెగ్యులేటర్ నిర్మాణం జరిగిందని, వాటికి అనుసంధానంగా కాల్వల తవ్వకం పనులు చేపట్టాల్సి ఉందన్నారు. ఈ పనులకు అంచనాలు రూపొందించగా రూ 1.10కోట్ల ఖర్చు అవుతుందని చెప్పారు. ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయించి ఖరీఫ్ పంటలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

నా మోటార్లను వినియోగించుకోండి: మాజీ ఎమ్మెల్యే వంశీ

హనుమాన్‌జంక్షన్‌రూరల్: పోలవరం కాలువ నుంచి పట్టిసీమ నీటిని పొలాలకు తరలించేందుకు వీలుగా తన సొంత ఖర్చుతో ఏర్పాటు చేసిన మోటార్లు, సామగ్రి అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే వంశీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గంలోని బాపులపాడు, గన్నవరం, ఉంగుటూరు, విజయవాడ రూరల్ మండలాల్లోని రైతులకు ఉపయోగపడే విధంగా 500 మోటార్లు, సామాగ్రి కేవలం రైతులు మాత్రమే ఉపయోగించుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. రాజకీయాల కతీతంగా సేవలందించేందుకు రైతు ప్రయోజనాలే ముఖ్యంగా భావించి స్వచ్ఛందంగా చేస్తున్న కార్యక్రమంగా భావించి మోటార్లను సద్వినియోగం చేసుకోవాలని వంశీ విజ్ఞప్తి చేశారు.

గన్నవరం రోటరీ క్లబ్‌కు అవార్డుల పంట



గన్నవరం, జూలై 1: అత్యుత్తమ సేవలకు గన్నవరం రోటరీ క్లబ్ అవార్డులన సాధించినట్లు క్లబ్ అధ్యక్షుడు జాస్తి విజయభూషణ్‌కుమార్ తెలిపారు. వివిధ సేవా కార్యక్రమాలను గుర్తించిన రోటరీ ఇంటర్నేషనల్ - 3020 అవార్డులను ప్రదానం చేసిందన్నారు. మొత్తం పది అవార్డులు వచ్చాయని, గోల్డ్ విభాగంలో ఉత్తమ అధ్యక్షుడిగా తనకు, కార్యదర్శిగా నర్రా సీతారామారావులకు అవార్డులు వచ్చినట్లు తెలిపారు. అలాగే గోల్డ్ కేటగిరిలో ఉత్తమ క్లబ్ అవార్డు, యూత్ సర్వీస్‌కు గాను డైమాండ్ అవార్డు, క్లబ్ సర్వీస్‌కు సిల్వర్ అవార్డులు దక్కినట్లు చెప్పారు. పబ్లిక్ ఇమేజ్, కమ్యూనిటీ సర్వీసెస్, సభ్యత్వ నమోదు, బేసిక్ ఎడ్యుకేషన్ అండ్ లెప్రసీ విభాగాల్లో ప్లాటినమ్ అవార్డులు వచ్చాయని తెలిపారు. క్లబ్ ద్వారా అందించిన అత్యుత్తమ సేవలు, సభ్యులందరి సమిష్టి కృషి వల్లే ఇన్ని అవార్డులు తమ క్లబ్‌కు వచ్చినట్లుగా విజయభూషణ్‌కుమార్ పేర్కొన్నారు. అధ్యక్ష కార్యదర్శులను పలువురు రోటరీయన్‌లు, గ్రామ ప్రముఖులు అభినందించారు.



గన్నవరం కోర్టు వద్ద నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

చట్టాల్లో మార్పులపై న్యాయవాదుల నిరసన

గన్నవరం, జూలై 1: కేంద్ర ప్రభుత్వ చేసిన చట్టాల్లో చేసిన మార్పులతో లాకప్‌లు, జైళ్లు నిండిపోతాయని న్యాయవాదులు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ నూతన చట్టాలను ఖండిస్తూ కోర్టు వద్ద న్యాయవాదులు నిరసన తెలిపారు. ఐపీసీ, సీఆర్పీసీ ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ ఆధారంగా కొద్దోగొప్పో ఉన్నంతలో మేలు జరుగుతుందన్నారు. ఇప్పుడు కొత్త చట్టాలు అమల్లోకి వస్తున్నాయన్నారు. ఏ మాత్రం దయాదాక్షిణ్యాలు లేకుండా మనువాదం పునాదిగా ఆటవిక దృక్పథంతో తయారు చేసిన అర్థరహిత అనాగరిక చట్టాలని వివరించారు. బార్ అసోసియేషన్ నాయకులు అనుమోలు వెంకటేశ్వరరావు, సాంబశివరావు, టి.వెంకయ్య, జి.భాస్కరరావు, బివి స్వామి, కె.స్రవంతి, డి.బదరినాద్, కె.సుబ్బారావు, తంబికుమార్ తదితరులు పాల్గొన్నారు.

అతిసార నిర్మూలనపై అవగాహనా ర్యాలీ

ఉంగుటూరు: డయేరియా బారిన పడకుండా తగు జాగ్రత్తలు పాటించాలని ఆత్కూరు పీహెచ్‌సీ వైద్యాధికారి, డాక్టర్ బి.మనోహర్‌రెడ్డి అన్నారు. డయేరియా లక్షణాలు, నివారణా చర్యలపై అవగాహన కల్పించే పోస్టర్లను సోమవారం పీహెచ్‌సీలో ఆవిష్కరించారు. అవగాహనా ర్యాలీ నిర్వహించారు. వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈవో సీహెచ్ సాంబశివరాజు, హెల్త్ సూపర్‌వైజర్ అంకూరి నాగమల్లేశ్వరరావు, సీహెచ్‌వో ఎస్.రామారావు, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఉప్పలూరు (కంకిపాడు): పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీపీ నెరుసు రాజ్యలక్ష్మీ అన్నారు. ఉప్పలూరు పిహెచ్‌సీ ఆధ్వర్యంలో డయేరియా నివారణ చర్యలపై సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ రామకృష్ణ, ఇన్‌చార్జి ఎంపీడీవో భాస్కర్, మండల వైద్యాధికారి సుధా ప్రసూజ, సర్పంచ్ లాం సోనియా, కె. సుబ్బారావు, వైద్యాధికారి డాక్టర్ అంజ, ఎంపీహెచ్‌ఈవో శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

అధ్వానపు రోడ్లు..అవస్థలు పడుతున్న ప్రజలు

పెనమలూరు, జూలై 1: అధ్వానపు రోడ్లతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. వర్షం కురిస్తే కానూరు మెయిన్ రోడ్డు ప్రజలకు నరకం చూపిస్తోంది. రోడ్డు పొడవునా భారీ గుంతలతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. యూనియన్ బ్యాంకు వద్ద, కెనడీ పాఠశాల సమీపంలో రోడ్డు చిన్నపాటి వర్షాలకే అధ్వానంగా తయారైంది. జనవరికి గుంతల రోడ్డుకు మరమ్మతులు చేశారు. తూతూ మంత్రంగా చేయడంతో నెలలు తిరగకుండానే రోడ్డు ఛిద్రమైపోయింది. ఇంజనీరింగ్ అధికారులు నాణ్యత పాటించకపోవడంతో తరచుగా రోడ్డు పాడవుతోందని విమర్శలు వినిపిస్తున్నాయి. డ్రెయిన్ల కంటే రోడ్డు పల్లంలో ఉండడం, రోడ్డుపై నిలిచిన నీళ్ల డ్రెయిన్లలో పోకపోవడంతో ఈ దుస్థితి నెలకొందని ప్రజలు తెలిపారు. పంట కాల్వ రోడ్డును వందడుగుల రోడ్డుతో అనుసంధానించే కానూరు సూపర్‌విజ్ రోడ్డు ప్రయాణికులకు నిత్యం నరకం చూపిస్తోంది. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి చేద్దామని అంచనాలు తయారు చేసి రోడ్డు పనులను ప్రారంభించగా, వెంటనే వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఆ పనులను నిధుల లేమితో అటకెక్కించింది. ప్రస్తుతం ఈరోడ్డులో ప్రయాణించాలంటే బెంబేలెత్తిపోతున్నారు. కానూరు ప్రధాన రోడ్డు, సూపర్‌విజ్ రోడ్లలో వాహనదారులు పదుల సంఖ్యలో ప్రమాదాలకు గురయినట్లు స్థానికులు తెలిపారు. అధికారులు రోడ్లను శాశ్వత, యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని స్థానికుల కోరుతున్నారు.





అధ్వానంగా ఉన్న కానూరు ప్రధాన రోడ్డు, సూపర్‌విజ్ రోడ్డు

వైద్యులు దైవంతో సమానం

● డాక్టర్స్ డే వేడుకల్లో వక్తల ఉద్ఘాటన

హనుమాన్‌జంక్షన్‌రూరల్: తల్లిదండ్రులు జన్మనిస్తే వైద్యులు పునర్జన్మ నిస్తారని అందుకే వారు దైవంతో సమానమని లయన్స్ అధ్యక్షుడు కళ్లేపల్లి నారాయణరావు, బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ లలితాంబ పేర్కొన్నారు. లయన్స్‌క్లబ్ ఆఫ్ హనుమాన్ జంక్షన్, బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో డాక్టర్ బీసీ రాయ్ జయంతి సందర్భంగా సోమవారం డాక్టర్స్ డే నిర్వహించారు. ప్రపంచం మొత్తం కరోనా విపత్కర పరిస్థితుల్లో భయాందోళనలకు గురవుతుంటే ప్రజారోగ్యమే ముఖ్యమంటూ సేవలందించడం వైద్యుల వల్లే సాధ్యమయిందన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బాపులపాడు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మంజూష, వీరవల్లి పీహెచ్‌సీ డాక్టర్ కిరణ్మయిలను ఘనంగా సత్కరించారు. కార్యదర్శి తమిరి రమేష్, అక్కినేని రాఘవేంద్ర రావు, చలసాని వెంకటేశ్వరరావు, నండూరి శర్మ, తాడి రంగారావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ బళ్ల లలితాంబ ఆధ్వర్యంలో డాక్టర్ దుట్టా రామచంద్రరావు, డాక్టర్ నడమింటి బలరామకృష్ణలను ఘనంగా సత్కరించారు. బ్యాంకు సిబ్బంది ఆకాష్, వేగిరెడ్డి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



బాపులపాడు మండల వైద్యాధికారి డాక్టర్ మంజూషను సత్కరిస్తున్న లయన్స్ నాయకులు కళ్లేపల్లి నారాయణరావు, రమేష్

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	127, 136, 147
చికెన్ విత్ స్కిన్	240
చికెన్ స్కిన్‌లెస్	250

నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ.5.40

కలెక్టర్ ఆదేశంతో కోనేరుసెంటర్‌లో మౌలిక సదుపాయాలు

మచిలీపట్నం టౌన్ : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కోనేరుసెంటర్‌లో సోమవారం మునిసిపల్ కమిషనర్ బాపిరాజు సంచార టాయిలెట్, పూలకుండీలు ఏర్పాటు చేశారు. కలెక్టర్ బాలాజీ కోనేరుసెంటర్ సందర్శించి పరిశుభ్రతపై సూచనలు ఇచ్చారు. దీంతో షాపుల వద్ద చెత్తను తరలించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఇతర గ్రామాల నుంచి కోనేరుసెంటర్‌కు వచ్చే వారికి సంచార టాయిలెట్లు ఏర్పాటు చేశారు. కుండీల్లో పూల మొక్కలు ఏర్పాటు చేశారు. కమిషనర్ మాట్లాడుతూ, కోనేరుసెంటర్‌ను అందంగా తీర్చిదిద్దేందుకు వ్యాపారస్తులు సహకరించాలన్నారు.



ఫత్తుల్లాబాద్‌లో పింఛను అందజేస్తున్న కొనకళ్ల నారాయణరావు



పెడనలో పింఛను అందజేస్తున్న ఎమ్మెల్యే కాగిత



లింగవరంలో పింఛను అందజేస్తున్న ఎమ్మెల్యే రాము



చిట్టూర్పులో శతాధిక వృద్ధురాలికి పింఛన్ అందజేస్తున్న నేతలు



కపిలేశ్వరపురంలో పింఛన్ అందజేస్తున్న తాతినేని

సామాజిక పెన్షన్ పంపిణీ పండుగ

సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం

మచిలీపట్నం టౌన్, జూలై 1 : సీఎం చంద్రబాబు మాట నిలుపుకుని పింఛన్లు పెంపుదల చేయడంతో వృద్ధులు, దివ్యాంగులు ఆనందంతో ఉన్నారని, పింఛన్ల పంపిణీ పండుగలా జరుగుతోందని జిల్లా అధ్యక్షుడు కొనకళ్ల నారాయణరావు అన్నారు. ఫతుల్లాబా ద్‌లో నారాయణరావు వృద్ధులకు పింఛన్లు పంపిణీ చేశారు. కానూరులో తెలుగురైతు అధ్యక్షుడు గోపు సత్యనారాయణ, ఈడేపల్లిలో టీడీపీ సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపీచంద్, డివిజన్ ఇన్‌చార్జి పి.వి. ఫణికుమార్ పింఛన్లు పంపిణీ చేశారు. చిన్నాపురంలో కాగిత వెంకటేశ్వరరావు, కాగిత గోపాలరావు పింఛన్లు పంపిణీ చేశారు. **పెడన** : బొడ్డు వేణుగోపాలరావుతో కలిసి కానూరి వీవర్స్ కాలనీలో ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ పింఛన్ల పంపిణీ ప్రారంభించారు. పంచకర్ల సురేష్, అర్జా వెంకట నగేష్, యక్కల శ్యామలయ్య, భట్ట శంకరరావు, వరుదు రామకృష్ణ, కమ్మగంటి బాబు, శలపాటి ప్రసాద్, ఎలిగట్ల ప్రసాద్ పాల్గొన్నారు. **పెడన రూరల్** : బల్లిపర్రులో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త పంచకర్ల సురేష్‌తో కలసి ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. **బంటుమిల్లి** : నాగేశ్వరరావుపేటలో పెన్షన్ పంపిణీని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ ప్రారంభించారు. **కృత్తివెన్ను** : కృత్తివెన్నులో పింఛన్ల పంపిణీని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ ప్రారంభించారు. ఒడుగు తులసీరావు, పిన్నెంటి రత్తయ్య, నెక్కంటి భాస్కరరావు, కూనసాని చిన్న, చిలుకూరి చంద్రశేఖర్, యాదంరెడ్డి కొండ, శ్రీనివాసరావు, వెంకట్రావు పాల్గొన్నారు. **గుడివాడ** : పట్టణంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము స్వయంగా పింఛన్లను పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ బాలసుబ్రహ్మణ్యం, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన ఇన్‌చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ పాల్గొన్నారు. **గుడివాడ రూరల్** : లింగవరంలో ఎమ్మెల్యే రాము పింఛన్లు పంపిణీ చేశారు. చిరంజీవి రెడ్డి, నరసారెడ్డి, గోపాలకృష్ణ, శ్రీనివాసరెడ్డి, ఈవోపీఆర్‌డి డి.వెంకటేశ్వరరావు, లింగవరం గ్రామస్థులు పాల్గొన్నారు. బొమ్ములూరు వాసే మురళీ, చౌటపల్లిలో అట్లూరి వెంకట రమణ ప్రసాద్, మోటూరులో గంటా బాలాజీ, మాజీ ఎంపీపీ గుత్తా శివరామకృష్ణ పింఛన్లు పంపిణీ చేశారు. దొండపాడులో నూతక్కి కుటంబరావు, డి.అమర్ ఆధ్వర్యంలో 99శాతం పింఛన్లు పంపిణీ చేశారు. **నందివాడ (పుట్టగుంట)** : పుట్టగుంట, పెదలింగాలలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు పింఛన్లు పంపిణీ చేశారు. నందివాడ, తుమ్మలపల్లి, ఇలపర్రు, పొలుకొండ, తమిరిశ, కుదరవల్లి గ్రామాల్లో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. **గుడ్లవల్లేరు** : పింఛన్ల పంపిణీలో 97 శాతంతో మండలం జిల్లాలో అగ్రస్థానంలో నిలిచింది. పోలగాని వెంకటేశ్వరరావు, కాజ లక్ష్మణ ఆధ్వర్యంలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కూరాడలో జనసేన నాయకులు చిలంకుర్తి వెంకట్ ఆధ్వర్యంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం జరిపారు. **పామర్రు** : బాపూజీపేట కాలనీలో పింఛన్ల పంపిణీని ఎమ్మెల్యే కుమార్‌రాజా ప్రారంభించారు. చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం జరిపారు. జనసేన ఇన్‌చార్జి తాడిశెట్టి నరేష్‌తో, కుదరవల్లి ప్రవీణ్‌చంద్ర, వల్లూరిపల్లి గణేష్ పాల్గొన్నారు. తొలిరోజు **అవనిగడ్డ** : అవనిగడ్డ ఎస్సీ కాలనీలో పింఛన్ల పంపిణీని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ లాంఛనంగా ప్రారంభించారు. మండలి వెంకట్రామ్, కొల్లూరి వెంకటేశ్వరరావు, ఘంటసాల రాజమోహనరావు, బచ్చు రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు. అవనిగడ్డ మండలం రామచంద్రపురం శివారు వలందపాలెం గ్రామంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కొల్లూరి వెంకటేశ్వరరావు, రామచంద్రపురం మాజీ సర్పంచ్ అద్దంకి నారాయణరావు, పంచాయతీ కార్యదర్శి బండే శేషగిరిరావు, బచ్చు రఘునాథ్ ప్రసాద్ పాల్గొన్నారు. **చల్లపల్లి** : మండలంలో 8262 మందికి పింఛన్లు పంపిణీ చేసి తొలి రోజు 96.61 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు ఎంపీడీవో ఎం.నాగలక్ష్మి, ఈవోఆర్డీ బి.అశోక్‌కుమార్ తెలిపారు. చల్లపల్లిలో సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, కార్యదర్శి పి.వి.మాధవేంద్రరరావు పింఛన్ల పంపిణీ ప్రారంభించారు. చల్లపల్లిలో పైడిపాముల స్వప్న, ముమ్మనేని నాని, షేక్ నబీషోరి, మంగళాపురంలో వైస్ఎంపీపీ పిట్టు వెంకటేశ్వరమ్మ, సర్పంచ్ డొక్కు నాగేశ్వరరావు, లక్ష్మీపురంలో సర్పంచ్ కొల్లూరు కోటేశ్వరరావు, మాలెంపాటి శ్రీనివాసరావు, పురిటిగడ్డలో రాజులపాటి అంకమ్మ, వక్కలగడ్డలో మట్టా మంజూష, సర్పంచ్‌లు పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. **ఘంటసాల** : చిట్టూర్పులో శతాధిక వృద్ధురాలు మల్లిపెద్ది రాజ్యలక్ష్మికి వెళ్లి మండల టీడీపీ అధ్యక్షుడు తుమ్మల చౌదరిబాబు, సర్పంచ్ గూడపాటి వెంకటేశ్వరరావు పింఛన్ అందజేశారు. ఉపసర్పంచ్ గుత్తికొండ రాజ్యలక్ష్మి, కార్యదర్శి లక్ష్మీకృష్ణవేణి పాల్గొన్నారు. తాడేపల్లిలో పరుచూరి సుభాష్ చంద్రబోస్ పింఛన్లను పంపిణీ చేసి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఘంటసాలలో గొర్రెపాటి వెంకట రామకృష్ణ, భాను ప్రకాష్ పింఛన్ల పంపిణీలో పాల్గొని చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. శ్రీకాకుళంలో ఎంపీటీసీ సభ్యుడు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), సర్పంచ్ ముప్పనేని రవిప్రసాద్ పింఛన్లు పంపిణీ చేశారు. మల్లాయిచిట్టూరు, యండకుదురుల్లో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకాలు చేశారు. **మోపిదేవి** : ఉత్తర చిరువోలులంక, పెదప్రోలు, మోపిదేవి గ్రామాల్లో ఎంపీపీ నడకుదుటి జననికుమారి, మెడబలిమి మల్లికార్జునరావు లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ ప్రారంభించారు. పెదకళ్లేపల్లిలో వైస్ ఎంపీపీ కడవకొల్లు సీతారామాంజనేయులు, సర్పంచ్ అరజా సంధ్యారాణి, పెదప్రోలులో సర్పం చ్ పోలిమెట్ల ఏసుబాబు, బొబ్బర్లంక సర్పంచ్ దొప్పలపూడి గంగాభవాని పింఛన్ల పంపిణీ ప్రారంభించారు. చంద్రబాబు పవన్ కల్యాణ్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. **అవనిగడ్డ రూరల్** : వేకనూరులో కార్యదర్శి పద్మావతి పింఛన్లు అందజేశారు. అశ్వారావుపాలెంలో పవన్ కల్యాణ్, చంద్రబాబు చిత్రపటాలకు విశ్వనాథుని మురళీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. పాత ఎడ్లంకలో సర్పంచ్ పాలేటి సామ్రాజ్యం పంపిణీ చేశారు. **నాగాయలంక** : తలశిల స్వర్ణలత, లకనం నాగాంజనేయులు, మండవ బాలవర్ధిరావు నాగాయలంకలో పింఛన్ల పంపిణీ చేశారు. **కోడూరు** : ప్రధాన సెంటర్‌లో, గొల్లపాలెం రోడ్డు, మాచవరంలో, వి.కొత్తపాలెంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి పింఛన్ పంపిణీని ప్రారంభించారు. విశ్వనాథపల్లిలో దివ్యాం గురాలు తోట వెంకటేశ్వరమ్మకు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ రూ.15 వేల పింఛన్ అందజేశారు. మండలి వెంకట్రామ్, శీలం అశ్విన్ కుమార్, బండే శ్రీనివాసరావు, మర్రే గంగయ్య పాల్గొన్నారు. **నాగాయలంక** : మండలంలో ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్లు 8,072 ఉండగా, ఉదయం నుంచి మండల, గ్రామస్థాయి అధికార ులు, ప్రజాప్రతినిధులు, కూటమి నేతలు ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు 96 శాతం అందించినట్లు అధికారులు తెలిపారు. **కూచిపూడి** : కూచిపూడి, పెదపూడి గ్రామాల్లో ఎమ్మెల్యే కుమార్ రాజా పింఛన్ల పంపిణీ ప్రారంభించారు. లింగమనేని రామలింగేశ్వరరావు, తాడిశెట్టి నరేష్, వీరంకి తులసీదాస్, తాతా ప్రభాకరరావు, కొండవీటి అమర బాలేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. మొవ్వలో అధికారులతో కలసి కూటమి నేతలు లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. తాతినేని పూర్ణచంద్రరావు, మండవ రత్నగిరిరావు, మండవ శ్రీకృష్ణ, మండవ కోటేశ్వరరావు, శీలం బాబురావు, పొట్లూరి బ్రహ్మేశ్వరరావు, ఈడే నాగేశ్వరరావు, కాజలో తాతా నారాయణరావు పాల్గొన్నారు. **పెదపారుపూడి** : పెదపారుపూడిలో పింఛన్ల పంపిణీని కుమార్ రాజా ప్రారంభించారు. వెంట్రప్రగడలో చలసాని రమేష్ చౌదరి పింఛన్ల పంపిణీ చేశారు. వింజనంపాడు, దోసపాడు, భూషణగుళ్ల, చినపారుపూడి, యలమర్రు, పాములపాడు, అప్పికట్ల, వానపాముల గ్రామాల్లో పెన్షన్ల పంపిణీ జరిగింది. **తోట్లవల్లూరు** : తోట్లవల్లూరులో వీరంకి గురుమూర్తి పింఛన్‌తో పాటు లబ్ధిదారులకు స్వీట్ బాక్సు అందించారు. తోట్లవల్లూరు, యాకమూరులో ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా పింఛన్ పంపిణీ చేశారు. **పమిడి ముక్కల** : వీరంకిలాకులో ఎమ్మెల్యే కుమార్‌రాజా, కపిలేశ్వరపురంలో టీడీపీ నాయకులు తాతినేని రమేష్, సాయిదత్ పింఛన్లు పంపిణీ చేశారు. బాబి, ప్రదీప్, రమేశ్ సేవాదళం సేవలందించారు.



విశ్వనాథపల్లిలో దివ్యాంగురాలికి పెన్షన్ అందజేస్తున్న ఎమ్మెల్యే మండలి



కూచిపూడిలో అవ్వ కాళ్లకు నమస్కరిస్తున్న ఎమ్మెల్యే కుమార్ రాజా



రైతుకు సత్కారం

గుడివాడ : ప్రపంచ వ్యవసాయ దినోత్సవం సందర్భంగా పెదపారుపూడి మండలం వింజరంపాడుకు చెందిన కొమ్మా పిచ్చేశ్వరరావును సోమవారం శ్రీకృష్ణ ఎంటర్‌ప్రైజెస్ అధినేత వల్లపోతు వెంకట నాగబాబు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షులు పుట్టి హరికుమార్, నవభారత్ ఖాదీ స్టోర్స్ అధినేత సయ్యద్ గఫార్, నేలపాటి శ్యామ్యూల్, కంతేటి హరిబాబు, మాకుల సత్యం, పుట్టి నాగరాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతుల సంక్షేమమే కృష్ణా మిల్క్‌యూనియన్ ధ్యేయం

మోపిదేవి : పాడి రైతుల సంక్షేమమే ధ్యేయంగా కృష్ణా మిల్క్ యూనియన్ పని చేస్తుందని చైర్మన్ చలసాని ఆంజనేయులు తెలిపారు. రైతు సంక్షేమం - మన మతం, అలుపెరగని సేవ - మన అభిమతం కార్యక్రమంలో భాగంగా పెదప్రోలు పాల ఉత్పత్తిదారుల కేంద్రాన్ని సందర్శించారు. మిల్క్ యూనియన్ చేపడుతున్న కార్యక్రమాలు రైతులకు వివరించారు. యూనియన్ పాలకవర్గ సభ్యులు వేమూరి సాయి వెంకట రమణ, ట్రస్ట్ బోర్డు సభ్యులు గోళ్ల పూర్ణమల్లిఖార్జునరావు, సంఘ అధ్యక్షులు నాదెళ్ల భవాని ప్రసాద్, పామర్రు పాలశీతలీకరణ కేంద్రం మేనేజర్ గోపీనాథ్, సూపర్‌వైజర్ వరప్రసాద్ రైతులు పాల్గొన్నారు

రైలు నుంచి జారిపడి తీవ్రగాయాలు

గుడివాడ : మల్లాయిపాలెం రైల్వే గేటు వద్ద సుమారు 60 సంవత్సరాల గుర్తు తెలియని వ్యక్తి రైలు బండి నుంచి జారిపడి తీవ్రంగా గాయపడ్డాడు. తన పేరు రమణ అని తెలిపినట్లు తెలిపారు. గాయపడిన వ్యక్తిని వెంటనే 108 అంబులెన్స్‌లో ద్వారా రైల్వే సిబ్బంది ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడ ఆసుపత్రికి రిఫర్ చేసినట్లు రైల్వే ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

గుడివాడ : రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జి.వి పూర్ణచంద్రరావు కమ్యూనిటీ హాల్‌లో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. రక్తదాన శిబిరాన్ని క్లబ్ కౌన్సిలర్ జి.బాబు శ్రీకర్ ప్రారంభించారు. ఏ ఎన్ఆర్ కళాశాల విద్యార్థులు 46 మంది రక్తదానం చేశారు. రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యదర్శి భవిరి శంకరనాథ్, క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు టి.ఎన్ రాజశేఖర్, జి.కిరణ్‌బాబు, కోశాధికారి ఎన్. ప్రసాద్, ఉపాధ్యక్షులు వై.సుహాస్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గుడివాడలో రోజు విడిచి రోజు తాగునీరు సరఫరా

గుడివాడ : సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులో నీటి నిల్వలు తక్కువగా ఉన్నందున, కాలువల్లో నీటి విడుదల ఆలస్యమవుతున్న దృష్ట్యా ఈ నెల 2వ తేదీ నుంచి రోజు విడిచి రోజు తాగునీరు సరఫరా చేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ జి.బాలసుబ్రహ్మణ్యం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున పట్టణ ప్రజలు సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

చాట్ల మస్తాన్‌కు ఎమ్మెల్యే కుమార్ రాజా నివాళి

పామర్రు : చాట్లవానిపురానికి చెందిన చాట్ల మస్తాన్‌రావు (85) సోమవారం మృతి చెందాడు. మస్తాన్‌రావు భౌతికకాయాన్ని ఎమ్మెల్యే వర్లకుమార్‌రాజా సందర్శించి నివాళులర్పించారు. మస్తాన్ మృతితో చాట్లవానిపురం పెద్దదిక్కును కోల్పోయిందన్నారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. తాడిశెట్టి నరేష్ చాట్ల రమేష్, రామారావు, పున్నమ్మ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కుమార్ రాజాకు సత్కారం

పామర్రు : అత్యధిక మెజార్టీతో గెలుపొందిన ఎమ్మెల్యే వర్లకుమార్‌రాజాను ముత్యాలసాంబయ్య, మధు యూత్ ఆధ్వర్యంలో ముత్యాల గార్డెన్స్‌లో సోమవారం ఘనంగా సత్కరించారు. ముత్యాల చిన్ని, కుదరవల్లి ప్రవీణ్‌చంద్ర, వల్లూరిపల్లి గణేష్, మధు, ఉమా, రావూరి శివయ్య, తాడిశెట్టి సాంబశివరావు, పానుగంటి సందీప్, దాలిపర్తి ప్రసాద్, చక్రాల రాజు దాసరి కొండ, కమ్మిలి నాగ అనిల్‌కుమార్, ధూళిపూడి కృష్ణ కిషోర్, మంతెన రామంజనేయులు, చాట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ రాజ్‌కుమార్‌ను సత్కరిస్తున్న బీసీ సంఘం నేతలు

ఘనంగా డాక్టర్స్ డే

గుడివాడ : బీసీ సంఘం రాష్ట్ర నాయకులు రావులకొల్లు నాగమల్లేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం జాతీయ వైద్యుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ రాజ్‌కుమార్, డాక్టర్ బండారు శ్యామ్, డాక్టర్ అనూష, డాక్టర్ శ్రీకృష్ణయాదవ్‌లను ఘనంగా సత్కరించారు. దొండపాటి వెంకటకృష్ణారావు, బోయిన సోమశేఖర్, మండాది శ్రీనివాసరావు, బడుగు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ వేణుగోపాలరావు, జయశ్రీ దంపతులను సన్మానిస్తున్న లయన్స్ సభ్యులు

లయన్స్ ఆధ్వర్యంలో డాక్టర్లకు సత్కారం

గుడ్లవల్లేరు : అంతర్జాతీయ డాక్టర్ దినోత్సవాన్ని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సీనియర్ డాక్టర్ ఉప్పలపాటి వేణుగోపాలరావు, డాక్టర్ జయశ్రీ దంపతులను, డాక్టర్ దుక్కిపాటి మోహన్, పీహెచ్‌సీ డాక్టర్ గోపాల్ నాయక్, డాక్టర్ యశశ్విని, కౌతవరం పీహెచ్‌సీ డాక్టర్ మాధవిలను ఘనంగా సన్మానించారు. లయన్స్ మాజీ గవర్నర్ వైపిసి ప్రసాద్, అధ్యక్షురాలు ఎన్.శశికళ, కోశాధికారి పెరుమాళ్ళు నవాబు, జంగం మోహనరావు, చిట్టిబాబు, సూరపనేని పరంధామయ్య, పాతూరి వెంకటేశ్వరరావు(బుజ్జి), చాపరాల బాలాజీ, చాపరాల రాజేశ్వరరావు, వెనిగళ్ళ నాగేశ్వరరావు పాల్గొన్నారు.



మచిలీపట్నంలో వైద్యులకు సత్కారం

మచిలీపట్నం టౌన్ : డాక్టర్ డే సందర్భంగా సోమవారం పలువురు వైద్యులను వాసవీ, వాసవీ వనిత, వాసవీ ఇంటర్నేషనల్, వాసవీ కపుల్స్ ఆధ్వర్యంలో సత్కరించారు. డాక్టర్ సురేంద్ర, రమేష్, శ్రీలక్ష్మిలతో పాటు చార్టర్డ్ అకౌంటెంట్లు శాంతిశ్రీ, శ్యామ్‌లాల్, సిహెచ్. గోపాలకృష్ణలను సత్కరించారు. యెండూరి సురేష్, రంగనాయకులు, శ్రీకాకుళపు రేణుకారాణి, వేముల శిరీష, జల్లూరి దివ్యశ్రీ, అన్నం అశోక్, వేముల మూర్తి,జల్లూరి రాంబాబు, తమ్మన అనూరాధ, తమ్మన ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌బీఐ ఆవిర్భావ దినోత్సవం

మచిలీపట్నం టౌన్ : ఖాతాదారుల అవసరాలకు అనుగుణంగా ఎస్‌బీఐ సేవలందిస్తోందని రీజనల్ మేనేజర్ సిరివెళ్ళ సుబ్రహ్మణ్యం అన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మణిపాల్ ఆసుపత్రి సహకారంతో ఉచిత వైద్య సేవా శిబిరం నిర్వహించారు. ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్లు ఏసుపాదం, మురళీధర్, సంతోష్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. **పెదపారుపూడి** : స్టేట్ బ్యాంక్ సేవలను ప్రజలందరూ సద్వి నియోగం చేసుకోవాలని వెంట్రప్రగడ బ్రాంచి మేనేజర్ డి.రవికుమార్ అన్నారు. స్టేట్ బ్యాంక్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులకు, సిబ్బందికి స్వీట్లు పంపిణీ చేశారు. ఫీల్డ్ ఆఫీసర్ ఎస్.చైతన్య, క్యాష్ ఇంచార్జ్ ఎం.మీనాక్షి, క్యాషియర్ ఓ.నాగేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.



కూచిపూడి రోటరీ క్లబ్‌కు తొమ్మిది అవార్డులు

కూచిపూడి : కూచిపూడి రోటరీక్లబ్ చేసిన సేవలకు గుర్తింపుగా తొమ్మిది అవార్డులు దక్కాయి. జిల్లా గవర్నర్ ఆర్.వి.సుబ్బారావు చేతులమీదుగా అవార్డులు ప్రధానం చేశారు. కూచిపూడి రోటరీక్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కె.రామాంజనేయులు, ఎన్.వి.రవిబాబు, మాజీ అధ్యక్షులు బి.రామశేష సాయి, పాగోలు రమేష్ బాబులను ఈ సందర్భంగా అభినందించారు.

పోతేపల్లి ముంపునకు గురికాకుండా చర్యలు

మచిలీపట్నం టౌన్ : పోతేపల్లి గ్రామంలోని పలు ప్రాం తాలు ముంపనకు గురికాకుండా చర్యలు చేపట్టాలని ఆర్డీవో వాణి సూచించారు. పోతేపల్లి గ్రామంలోని ప్రధాన సమస్యలపై గ్రామస్థులు మంత్రి కొల్లు రవీంద్ర ముందు ఉంచారు. ఈ నేపథ్యంలో రైల్వేగేటు పక్కన ఉన్న డ్రెయిన్ ఆర్డీవో వాణి పరిశీలించారు. టీడీపీ నాయకుడు మధు తదితరులు పాల్గొన్నారు.

భారీ అన్న అన్నసమారాధన

చల్లపల్లి : శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి ఆలయ ఆరవ వార్షికోత్సవంలో భాగంగా సోమవారం యువనేతలు మండలి వెంకట్రామ్, శీలం అశ్వినీకుమార్ అయ్యప్పస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ప్రతినిధులు వారిని దుశ్శాలువాలతో సత్కరించారు. అన్నసమారాధన కార్యక్రమాన్ని వెంకట్రామ్, అశ్వినీకుమార్‌లు ప్రారంభించారు. సుమారు ఎనిమిది వేల మందికి అన్నసమారాధన జరిగింది. ఉపసర్పంచ్ ముమ్మనేని నాని, నేతలు అడపా రాంబాబు, సోమిశెట్టి రాఘవేంద్రరరావు, మోర్ల శివ, రావులపల్లి పండు గురుస్వామి, వార్డుసభ్యుడు అంబటి భువనేశ్వరరావు, ఆలయ కమిటీ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.



లక్ష్మీపురంలో విద్యాకిట్లు పంపిణీ

కృత్తివెన్ను : లక్ష్మీపురం హైస్కూల్‌లో విద్యార్థులకు విద్యా కిట్‌లను ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అందజేశారు. విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాం, బ్యాగ్, బూ ట్లు ఇతర సామాగ్రిని ప్రభుత్వం అందిస్తుందని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జవాన్ల మృతికి ప్రజాప్రతినిధుల సంతాపం

మచిలీపట్నం టౌన్ : లద్దాఖ్ ప్రమాదంలో జవాన్ల మృతికి ఎంపీ వల్లభనేని బాలశౌరి, మంత్రి కొల్లు రవీంద్ర, మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణరావు, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండి రామకృష్ణ, బీజేపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి సోడిశెట్టి బాలాజీ, టీడీపీ, జనసేన నాయకులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. లద్దాఖ్‌లో యుద్ధ ట్యాంకర్ కొట్టుకుపోయిన ప్రమాదంలో సాదరబోయిన నాగరాజు, ముత్తుముల రామకృష్ణారెడ్డి, సుభాష్‌ఖాన్ మృతిచెందడం బాధాకరమని నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు.